లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను..
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా ఆధ్వర్యంలో లక్ష్యం
తెలుగు దిన/మాస పత్రిక, టివిలతోపాటు
లక్ష్యం (టివి) ఎలక్ట్రానిక్ మీడియా నందు పనిచేయుటకు రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా నందు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, మండలవారీగా విలేఖరులు కావలెను. బ్రాంచ్ మేనేజర్ల, ఆర్.సి. ఇన్‌ఛార్జ్‌లు కావలెను. ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి కెమెరామెన్స్, యాంకర్స్, వీడియో ఎడిటర్స్, పేపర్ మరియు అడ్వర్‌టైజ్‌మెంట్ డిజైనర్స్ అర్జంటుగా కావలెను.
చిన్న పత్రికల ముద్రణకు మావంతు చేయూతనిచ్చే సంకల్పంతో రాయితీతో ముద్రించగలము
మీడియా రంగం నందు అనుభవజ్ఞులైన సిబ్బందికి మాత్రమే ప్రాధాన్యత
ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
పి. శివరామ ప్రసాద్ యాదవ్
జనరల్ మేనేజర్
94946 53330
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్
63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:14 సంచిక:9 సోమవారం 9-3-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## స్వయం' బ్రాండ్ ఉత్పత్తులకు
# నేనే బ్రాండ్ అంబాసిడర్

- మహిళా ఉత్పత్తుల 'స్వయం ఏపీ' లోగో ఆవిష్కరణ
- మహిళా సంఘాలు రూపొందించిన 'స్వయం' ఉత్పత్తులే వాడాలి
- వచ్చే ఏడాదికి 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా చేస్తాం
- వెలుగు 2.0 కిందకు సెర్ప్, మెప్మా సంస్థలు
- పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు చర్యలు
- స్వయం సహాయ సంఘాలకు రూ.10,100 కోట్ల మెగా చెక్కు అందజేసిన సీఎం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు







**అమరావతి, మార్చి 8 (లక్ష్యం న్యూస్)**
ఈ ఏడాదిలో మరో 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిరుడు చెప్పినట్టే ఏడాదిలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలు చేశామని, వచ్చే ఏడాదికి దేశంలో 6 లక్షల మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఉన్న రాష్ట్రం ఏపీనే అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ ఇంటి నుంచి ఒక ఎంఎస్ఎంఈ ఉండాలని, అందులో 50 శాతం మహిళలే ఉండాలన్నది తన ఆకాంక్ష అని సీఎం అన్నారు. అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థినులతో కలిసి ముఖ్యమంత్రి ర్యాంప్ వాక్ చేస్తూ మహిళలకు అభివాదం చేశారు. అనంతరం స్వయం సహాయ సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలకు సంబంధించి 'స్వయం ఏపీ' లోగోను ఆవిష్కరించారు. ఐదుగురు ఉత్తమ ఎంట్రపెన్యూర్‌లకు వేదికపై సన్మానం చేసి అభినందించారు. 6,81,506 మంది మహిళలకు వివిధ విభాగాల నుంచి సబ్సిడీతో ఇచ్చే రూ.10,100 కోట్ల రుణాల మెగా చెక్కును అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

### - మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు

'తెలుగింటి ఆడపడుచులకు, దేశంలోని ప్రతీ మహిళకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నా. కష్టానికి, ప్రేమకు, త్యాగానికి ప్రతిరూపం మహిళలు. స్త్రీలను ఆరాధించి, పూజించిన చోట సంపదకు లోటు ఉండదు. ముఖ్యమంత్రిగానే కాదు..వ్యక్తిగతం గానూ ఆడబిడ్డలనూ అభిమానిస్తా. 1911 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈసారి హక్కులు, న్యాయం, చర్యలు అనే కొత్త థీమ్‌ని ప్రవేశపెట్టారు. మహిళా హక్కులు కాపాడటం, చట్టపరంగా న్యాయం చేయడం, వారి ఉన్నతికి చర్యలు తీసుకోవడం ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేలా థీమ్‌ను తీసుకున్నాం. మంత్రివర్గంలో ముగ్గురు మహిళా మంత్రులు సమర్థవంతంగా పని చేస్తున్నారు. దేశ అధ్యక్షురాలిగా ఒక గిరిజన మహిళ ఉన్నారు. దేశ ఆర్థికమంత్రి కూడా మన ఆడపడుచే. ఏటా బడ్జెట్‌ను సమర్థవంతంగా ప్రవేశపెడుతున్నారు. బడ్జెట్ రూపకల్పనకు మారుపేరు మహిళలు. కుటుంబానికి వచ్చిన ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగించే మన మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు. త్వరలో ఏపీ హైకోర్టుకు చీఫ్ జస్టిస్ కూడా మహిళే రాబోతున్నారు' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### - మహిళా సాధికారతకు బాటలు వేసింది ఎన్టీఆర్

'కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికే పనిచేస్తోంది. 2019-2024 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగి తీవ్రంగా నష్టపోయాం. పేదలకు న్యాయం చేయాలి, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తేవాలని కూటమిగా ఏర్పడ్డాం. మహిళలకు శక్తి సామర్థ్యాలను ఇచ్చిన పార్టీ తెలుగుదేశం. మహిళల పేరుపైన మీద ఇంటి స్థలాలు, రుణాలు, సంక్షేమ పథకాలను ఇస్తున్నాం. మొదటగా ఆడబిడ్డలకు న్యాయం చేసింది ఎన్టీఆరే. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు. విద్యలో మహిళలను ప్రోత్సహించేందుకు పద్మావతీ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 8 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దానికి కొనసాగింపుగా కళాశాలల్లో, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. చట్టసభల్లోనూ 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయి. ఎమ్మెల్యేలు కావాలనుకునే మహిళలు దీనికి సిద్ధంగా ఉండాలి. మహిళకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఉద్యోగాలు, కాలేజీల్లో రిజర్వేషన్లు పెడితే కొందరు వ్యతిరేకించారు. అయినా ఆడబిడ్డలు పైకి రావాలనే ఉద్దేశంతో ముందుకెళ్లాను. మగవాళ్ల కంటే ఎక్కువ ఆదాయం మహిళలు ఆర్జిస్తున్నారు. 1997లో ఆడబిడ్డ పుడితే భారమనే రోజుల్లోనే ఆలోచించి ఆడపిల్లల సంరక్షణ పథకం తెచ్చి రూ.5 వేలు డిపాజిట్ చేశాం.

## మహిళా రిటైర్ ఎస్.ఐ. మల్లేశ్వరి సేవలు
# అభినందనీయం

-అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్లేశ్వరి ఇంటికి వెళ్లి అభినందించిన హోం మంత్రి
-పోలీస్ శాఖకు మల్లేశ్వరి ఆదర్శం
-ఇలాంటి సేవాభావం గల వ్యక్తులు పోలీస్ శాఖకు ఎంతో అవసరంలి..హోం మంత్రి అనిత





**విజయవాడ(లక్ష్యం న్యూస్)**
విజయవాడ సిటీ మహిళా ఎస్.ఐ.గా విధులు నిర్వహిస్తూ ఇటీవల రిటైర్ అయిన మల్లేశ్వరి సేవలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి అనిత ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత స్వయంగా ఆమె నివాసానికి వెళ్లి మల్లేశ్వరిని అభినందించారు. మల్లేశ్వరి భర్త కూడా పోలీస్ శాఖలోనే సేవలందిస్తూ 2024 ఎన్నికల సమయంలో విధులు నిర్వహించే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరమని మంత్రి అనిత పేర్కొన్నారు. ఆ వ్యక్తిగత విషాదాన్ని అధిగమించి మల్లేశ్వరి మరింత సంకల్పంతో ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని అన్నారు. తన ఆసక్తితో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అందే కాంపెన్సేషన్ విభాగంలో చేరి, అనేక కుటుంబాలకు త్వరితగతిన పరిహారం అందేలా మల్లేశ్వరి అపారమైన కృషి చేసినట్లు మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు న్యాయం జరిగేలా వెంటనే కాంపెన్సేషన్ అందేలా ఆమె నిరంతరం సేవలు అందించారని కొనియాడారు. మల్లేశ్వరి కృషి వల్లే ఆంధ్రప్రదేశ్ పోలీస్ కాంపెన్సేషన్ విభాగం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా, ఎన్టీఆర్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని మంత్రి అనిత వెల్లడించారు. రిటైర్ అయిన తర్వాత కూడా అదే సేవాభావంతో ప్రజలకు సహాయం చేస్తూ ఉండటం నిజంగా గొప్ప విషయమని ఆమె అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్లేశ్వరి కుటుంబ సభ్యులను స్వయంగా కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మంత్రి అనిత తెలిపారు. పోలీస్ శాఖకు మల్లేశ్వరి ఒక ఆదర్శమని, ఇలాంటి సేవాభావం గల వ్యక్తులు పోలీస్ శాఖకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి అందించిన సేవలకు హోం మంత్రి అనిత మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

# నేడు నెల్లూరులో మహిళా జన్ సున్వాయి

- మహిళా సమస్యల పరిష్కారమే అజెండా
- రాయపాటి శైలజ

**మంగళగిరి(లక్ష్యం న్యూస్)**
నెల్లూరు జిల్లాలోని మహిళల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ఆధ్వర్యంలో రేపు మార్చి 9న మహిళా జన సున్వాయి పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు మహిళా కమిషన్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నెల్లూరు నగరం లోని జడ్పి మీటింగ్ హాల్ లో సోమవారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి వారి సమస్యలను మహిళా కమిషన్ కు విన్నవించి పరిష్కరించుకోవాలని ఈ ప్రకటనలో తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారమే అజెండాగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# డోన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

## - రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్న సీఎం

**అమరావతి, మార్చి 8 (లక్ష్యం న్యూస్)**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం నంద్యాల జిల్లాలో పర్యటించనున్నారు. డోన్ నియోజకవర్గం, కొత్తబురుజు గ్రామంలో రైతులకు పట్టాదారుపాసుపుస్తకాలను పంపిణీ చేయనున్నారు. ఉదయం 10.00 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11.20 గంటలకు కొత్తబురుజు గ్రామానికి చేరుకుంటారు. 11.35 గంటల నుంచి మధ్యాహ్నం 01.30 గంటల వరకు గ్రామ సభలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేసి ప్రజావేదిక సభలో పాల్గొంటారు. 02.05 గంటలకు స్థానిక రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముచ్చటిస్తారు. అనంతరం 02.40 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 05.40 గంటలకు తిరిగి అమరావతి చేరుకుంటారు

# మహిళామూర్తులకు

## "అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

## - కొలుసు పార్థసారథి

వినాస్త్రీయ జననం నాస్తి...(స్త్రీ లేకుండా పుట్టుక లేదు)
వినాస్త్రీయ గమనం నాస్తి...(స్త్రీ లేకుండా గమనం లేదు)
వినాస్త్రీయా జీవం నాస్తి....(స్త్రీ లేకుండా జీవం లేదు)
వినాస్త్రీయ సృష్టియేవ నాస్తి....(స్త్రీ లేకుండా ఈ సృష్టే లేదు)
మన జీవితంలో అడుగడుగునా అమ్మగా, అక్కగా, అత్తగా, చెల్లిగా, భార్యగా, అమ్మమ్మగా, నానమ్మగా ఇంకా అనేక బంధాలతో మనతో నిలిచి, మనల్ని గెలిపించేది మహిళ. మహిళలకు సమాన హక్కులు, అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, సామాజికంగా, ఆర్థికంగా సాధికారత సాధించే దిశగా ప్రోత్సహిద్దాం....ఈ సమాజాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం....మహిళా మూర్తులందరికీ "అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...."

# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి కందుల దుర్గేష్
- రాష్ట్ర మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్
- ప్రతి ఇంట్లో ఒక మహిళా పారిశ్రామికవేత్త ఉండాలన్నది సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం:మంత్రి కందుల దుర్గేష్
- 2026-27 నాటికి 5 లక్షల మందిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి దుర్గేష్



**అమరావతి:(లక్ష్యం న్యూస్)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కల్పించిన అవకాశంతో మహిళా శక్తిగా ఎదిగిన ప్రతి ఒక్క మహిళకు, రాష్ట్రంలోని మహిళలందరికీ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు, గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతి రాజధానిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు అనిత, సవిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, గుంటూరు జిల్లా కలెక్టర్ అన్సారియాలతో కలిసి పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ మహిళా శక్తిని కొనియాడారు. అంతకు ముందు సభా ప్రాంగణానికి విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు మంత్రి దుర్గేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత శక్తిని పెంచే విధంగా నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నేడు నవ్యాంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిని వివరించారు. రాష్ట్రంలోని మహిళలందరూ తమ కాళ్ళ మీద తమ నిలబడేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందించారని తెలిపారు..మహిళలకు వెన్నుదన్ను గా నిలిచిన నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. సెర్ప్, డ్వాక్రా సంఘాల్లోని సభ్యులకు ప్రభుత్వం ఇచ్చిన రుణాలతో ఎంట్రపెన్యూర్‌లుగా ఎదిగిన మహిళల ఆడియో-వీడియో ప్రదర్శనను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో ఒక మహిళా పారిశ్రామికవేత్త ఉండాలన్నది సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం. 2024-25లో ఇప్పటికే లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాం. 2026-27 నాటికి ఈ సంఖ్యను 5 లక్షలకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధి కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం 38 వేల కోట్ల రూపాయల భారీ ఆర్థిక సహకారాన్ని అందించింది. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఏటా రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ మహిళలకు అండగా నిలుస్తున్నాం. పేద మహిళల కోసం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నాం. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం చిన్న వ్యాపారులకు, సాధారణ మహిళలకు ఎంతో మేలు చేకూరుస్తోందని సూపర్ సిక్స్ పథకాలను, తద్వారా మహిళలకు ఒనగూరిన లబ్ధిని మంత్రి దుర్గేష్ వివరించారు. వచ్చే ఎన్నికల నాటికి సగం మంది మహిళలు రాజకీయ పదవులను పొందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చారిత్రాత్మక చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథంలో వేగంగా దూసుకుపోతోందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు, తద్వారా రాష్ట్రం బలోపేతం అవుతుందని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలందరూ అందిపుచ్చుకుని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## టీ20 ప్రపంచ కప్‌ను
# నిలబెట్టుకున భారత్..




(లక్ష్యం న్యూస్) :ఆదివారం నాడు నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో విజయం సాధించి పురుషుల ౹20 ప్రపంచ కప్ టైటిల్‌ను భారత్ నిలబెట్టుకుంది, ట్రోఫీని కాపాడుకున్న మొదటి జట్టుగా మరియు 3 సార్లు టోర్నమెంట్‌ను గెలుచుకున్న మొదటి జట్టుగా నిలిచింది. సంజు సామ్సన్ 46 బంతుల్లో 89 పరుగులు మరియు జస్ప్రీత్ బుమ్రా 4/15 విధ్వంసకర స్పెల్‌తో, భారతదేశం 86,824 మంది ప్రేక్షకుల ముందు న్యూజిలాండ్‌ను అధిగమించింది. భారతదేశం 255/5 స్కోర్ చేసింది - ౹20 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఇప్పటివరకు అత్యధిక స్కోరు - న్యూజిలాండ్‌ను 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ చేసింది, టిమ్ సీఫెర్ట్ 52 పరుగులతో పోరాడటం సందర్శకులకు ఏకైక ప్రకాశవంతమైన స్థానం.భారత ఇన్నింగ్స్‌లో శాంసన్, అభిషేక్ శర్మ తొలి వికెట్‌కు 98 పరుగులు జోడించడంతో అద్భుతమైన ఆరంభం లభించింది. అభిషేక్ 21 బంతుల్లో 52 పరుగులు చేయగా, ఇషాన్ కిషన్ 25 బంతుల్లో 54 పరుగులు చేసి జట్టు విజయాన్ని కొనసాగించాడు. జేమ్స్ నీషమ్ ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు తీసి శాంసన్, కిషన్, సూర్యకుమార్ యాదవ్‌లను వరుసగా అవుట్ చేశాడు, కానీ శివం దుబే ఎనిమిది బంతుల్లో 26 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. భారత్ స్కోరు 250 మార్కును దాటింది.256 పరుగులను కాపాడుకునేందుకు భారత్ తొలి దశలో అక్షర్ పటేల్, బుమ్రా రాణించడంతో న్యూజిలాండ్ పవర్ ప్లేలో 52/3తో కష్టాల్లో పడింది. సీఫెర్ట్ 23 బంతుల్లో అర్ధశతకం బాదాడు, కానీ మరో ఎండ్‌లో వికెట్లు పడుతూనే ఉన్నాయి. అక్షర్ 3/27 గణాంకాలను తిరిగి ఇచ్చాడు, బుమ్రా చివరిలో మూడు వికెట్లు తీసి ఇన్నింగ్స్‌ను ముగించాడు, న్యూజిలాండ్ 159 పరుగులకే ఆలౌట్ అయింది.ఈ విజయం భారతదేశానికి రెండు దీర్ఘకాల కష్టాలను కూడా ముగించింది - ౹20 ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌పై వారి తొలి విజయం మరియు 2023 వాణ× ప్రపంచ కప్ ఫైనల్‌లో మరియు టోర్నమెంట్ ప్రారంభంలో పరాజయాల తర్వాత అహ్మదాబాద్‌లో వారి తొలి ×జజ వైట్-బాల్ విజయం. తద్వారా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ దేశాన్ని పురుషుల ప్రపంచ కప్ టైటిల్‌కు నడిపించిన నాల్గవ భారత కెప్టెన్ అయ్యాడు, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నాయకత్వంలో అతి తక్కువ ఫార్మాట్‌లో భారతదేశం ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాడు.







కృష్ణా మచిలీపట్నం :
అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు వివిధ శాఖల అధికారులు

# స్వయం' బ్రాండ్ ఉత్పత్తులకు
# నేనే బ్రాండ్ అంబాసిడర్



(మొదటిపేజీ తరువాయి )
స్కూల్‌కు వెళ్లే 8, 9,10 తరగతి విద్యార్థినులకు సైకిళ్లు ఇచ్చి ప్రోత్సహించాను' అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

## – స్త్రీశక్తి ద్వారా ఇప్పటికి 50 కోట్ల బస్సు ప్రయాణాలు

డ్వాక్రా, మెప్మా సంఘాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. . గృహ హింసపై డ్వాక్రా సంఘాల్లో చర్చ జరగాలి. ప్రతీ ఇంట్లో ఆడబిడ్డకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత స్వయం సహాయక సంఘాలది. ఎంతమంది బిడ్డలున్నా తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇచ్చి మహిళల్ని గౌరవించాం. స్త్రీశక్తి పథకంతో బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం.గతేడాది ఆగస్టు 15న ప్రారంభించిన ఈ పథకం కింద ఇప్పటికి 50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు. దీపం పథకంతో మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇచ్చాం. ఇప్పుడు 3 సిలిండర్లు ఏడాదికి ఉచితంగా ఇస్తున్నాం. అమెరికా–ఇరాన్ యుద్ధం మన మార్కెట్లను ప్రభావితం చేస్తోంది. పెట్రోల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి. ఓపెన్ మార్కెట్లో సిలిండర్ ధర పెరిగినా ఆడబిడ్డలకు ఉచితంగానే అందిస్తాం. గత ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తామని చెప్పాం. ఇప్పటికి 1,12,686 మంది మహిళలు ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేశారు. డ్వాక్రా సభ్యులు, మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తారని, దీనివల్ల బ్యాంకులు విరివిగా రుణాలు ఇస్తున్నాయి' అని ముఖ్యమంత్రి తెలిపారు.

## – స్వయం బ్రాండ్లకు నేనే బ్రాండ్ అంబాసిడర్ అవుతా

'ప్రతీ ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని సంకల్పించాం. మన ఆడబిడ్డలు ఏదైనా మంచి పని కోసం సంకల్పం తీసుకున్నారంటే అది సాధించే వరకు వదలరు. 'స్వయం ఏపీ బ్రాండ్'ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. డ్వాక్రా సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మహిళలే వినియోగించుకోవాలి. అదే జరిగితే రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది ఉన్న డ్వాక్రా సభ్యుల ఇళ్లలోని 3.30 కోట్ల మంది వినియోగించుకుంటారు. మన బ్రాండ్లు బాగుంటే ప్రపంచమే మన దగ్గరకు వస్తుంది. స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చే బాధ్యత నేను తీసుకుంటాను. దేనికైనా బ్రాండ్, నాణ్యత చాలా ముఖ్యం. మంచి బ్రాండ్ ఉంటే తీసుకుంటారు. కావాల్సిన యంత్ర పరికరాలు ఇప్పించే బాధ్యత నాది. సొంత ఊర్లోనే కూర్చుని ఉత్పత్తులు తయారు చేసే బాధ్యత మహిళలది. మీ ఉత్పత్తులను మార్కెటింగ్ కల్పించే బాధ్యత తీసుకుంటాము. డ్వాక్రా మహిళల స్వయం బ్రాండ్లను ప్రమోట్ చేయడానికి నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. మహిళా పారిశ్రామికవేత్తలుగా నా భార్య, కోడలు సమర్థవంతంగా రాణిస్తున్నారు. హెరిటేజ్ నుంచి వస్తున్న సంపాదనతో నేను, లోకేష్ గౌరవంగా రాజకీయాలు చేస్తున్నాం. వారిలాగే ప్రతీ ఇంట్లోని ఆడబిడ్డ పారిశ్రామిక వేత్తలుగా ఉండాలనేది నా ఆకాంక్ష. వెలుగు ప్రాజెక్టు కిందకు సెర్ప్, మెప్మాలను తీసుకొస్తాం' అని సీఎం ప్రకటించారు.




## మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం సురక్షితం

'మహిళల ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహిళల్ని శక్తివంతంగా తీర్చిదిద్దుతాం. మహిళా అభివృద్ధి కోసం ఓ బ్లూ ప్రింట్ రూపొందించాం. ప్రతీ ఇంటి నుంచి ఎంఎస్ఎంఈలు ఆవిష్కృతం కావాలి. అందులో 50 శాతం మంది మహిళలే ఉండాలన్నది నా కోరిక. మహిళా సంఘాలు, ఎంఎస్ఎంఈలు తయారు చేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన స్వయం బ్రాండ్‌ను ప్రతిష్టాత్మక బ్రాండ్‌గా తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడతాం. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేందుకు పీ4 విధానం తీసుకొచ్చాం. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు. గత పాలనలో రాష్ట్రమంతా గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను తయారుచేశారు. మహిళలకు రక్షణ కరవైంది. ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది. గంజాయి బ్యాచ్‌కు మహిళలు బుద్ధి చెప్పాలి. ఆరోగ్యం విషయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలి. సర్వైకల్, బ్రెస్ట్ కాన్సర్లు వస్తున్నాయి. విరివిగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది' అని సీఎం అభిప్రాయపడ్డారు.

## – ఉమ్మడి కుటుంబమే అతిపెద్ద సంపద

'మనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. మన దేశానికి ఉమ్మడి కుటుంబాలే అతిపెద్ద సంపద. రేషన్, పెన్షన్, ఇంటి కోసం కుటుంబం విడిపోకూడదు. కుటుంబం వల్ల మనకు భద్రత వస్తుంది. పెద్ద వయసులో తల్లితండ్రులు ఒంటరిగా ఉండిపోతున్నారు. వృద్ధాప్య రేటు ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితి మారాలి. పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రోత్సాహకాలను ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాం. అదనంగా పెన్షన్, కుటుంబాన్ని బట్టి డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్ ఇళ్లు, 60 కేజీల వరకూ రేషన్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. 58 శాతం మంది ఒక్క బిడ్డకే పరిమితం అవుతున్నారు. కొందరు అసలు వద్దనుకుంటున్నారు. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకొచ్చాం. ఇద్దరు పిల్లలు ఉంటే మహిళలకే కాకుండా మగవారికి కూడా రెండు నెలల పాటు మెటర్నిటీ సెలవులిస్తాం. రాష్ట్రంలో ఆదాయం పెరగాలంటే అభివృద్ధి జరగాలి. అది సుపరిపాలనతోనే సాధ్యం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, కందుల దుర్గేష్, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి మహిళలు భారీగా తరలి వచ్చారు.

## మహిళలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు, తల్లులకు నా శుభాకాంక్షలు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు ఇవ్వడం నుంచి ప్రారంభమైన మహిళా సాధికారిత ప్రస్థానం ఈనాడు మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేసే విధంగా కొనసాగుతోంది. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, దీపం–2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, ఎన్టీఆర్ భరోసా వితంతు పింఛన్లు వంటి పథకాలను అమలుచేస్తున్నది. మెగా డీఎస్సీ ద్వారా 7955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 993 మహిళలకు కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం. అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేస్తున్నాం. 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని... ఇప్పటికి లక్ష మంది మహిళలను మైక్రో, ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్లుగా తయారు చేశాం. మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ.... కేంద్రంతో కలిసి మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ నుండి రక్షణకు ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టాం. మహిళల అభ్యున్నతి, భద్రత, గౌరవం, స్వేచ్ఛ కోసం అవసరమైన అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. మహిళా సాధికారత విషయంలో మరిన్ని విజయాలు సాధించేందుకు మీ అందరి సహకారం, భాగస్వామ్యం కోరుతూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

# మహిళలే దేశాభివృద్ధిలో కీలకం
## - డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి




**మచిలీపట్నం, మార్చి 8 లక్ష్యం న్యూస్**
మహిళలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అన్ని రంగాల్లో రాణించగలుగుతున్నారని డిప్యూటీ కలెక్టర్, ఉయ్యూరు ఆర్డిఓ బి శ్రీదేవి అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నపూర్ణా వృద్ధాశ్రమంలో శనివారం రాత్రి మహిళా దినోత్సవం జరిగింది. మానవత మచిలీపట్నం శాఖ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మహిళల ప్రగతిపై డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, పద్మావతి మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి అన్నపూర్ణ , అన్నపూర్ణా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కరెడ్ల సుశీల మాట్లాడారు. ఈ సందర్భంగా వై జె ఆర్, డిఎంఎస్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి నాగజ్యోతి, బాలాజీ విద్యాలయం ప్రిన్సిపాల్ కొమరగిరి హిమబిందు, టీచర్ పి కళ్యాణి, ఆధ్యాత్మిక సేవా కార్యకర్త కోరే చిట్టి కుమారి, సంగీత విధ్వాన్సురాలు అల్లాడ బాలా త్రిపుర సుందరి, యోగ మాస్టర్ వర్రే లీలావతి, కూచిపూడి నర్తకి శివలంక ఉషాకిరణ్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి శ్రీ రామ్, దిట్టకవి వెంకటేశ్వర రావు, ముదిగొండ శాస్త్రి, సామా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కొండవేటి కార్తికేయ మొదటి జన్మదిన వేడుకలలో విక్కుర్తి.



కొండవేటి కార్తికేయ మొదటి జన్మదిన వేడుకలకు కూటమి నాయకులు, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్, పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు హాజరయ్యారు.అవనిగడ్డకు చెందిన కొండవేటి వెంకట దుర్గాప్రసాద్ – మహేశ్వరి దంపతుల కుమారుడు కార్తికేయ మొదటి జన్మదిన వేడుకలు అవనిగడ్డ మండలంలోని రామచంద్రపురంలో గల ాూా కన్వెన్షన్ హాల్ ల్లో ఆదివారం వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా చిన్నారి కార్తికేయకు పలువురు ప్రముఖులు ఆశీస్సులు అందించారు. విక్కుర్తి శ్రీనివాస్ కార్తికేయను ఆశీర్వదించారు.కార్యక్రమంలో అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన పార్టీ నేత గుడివాక శివరావ్, విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పిరాటి రాంబాబు, పులిగడ్డ చంద్ర, అన్నపరెడ్డి లక్ష్మీ నారాయణ,బాలకృష్ణ, రేపల్లె ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం అభివృద్ధి, పార్టీ బలోపేతంపై
## మంత్రి కొల్లు రవీంద్ర సమన్వయ సమావేశం

**మచిలీపట్నం: మార్చి 8 లక్ష్యం న్యూస్**
మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర గారి ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మచిలీపట్నం నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రానున్న రోజుల్లో జరిగే పంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి కొల్లు రవీంద్ర గారు పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.అధికారాన్ని కోల్పోయిన వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజల్లోకి వెళ్లి సమర్థంగా ఎదుర్కోవాలని, సోషల్ మీడియాలో జరుగుతున్న అపప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రి సూచించారు. ప్రజలకు నిజాలను తెలియజేసేలా పార్టీ నాయకులు చురుకుగా పని చేయాలని పేర్కొన్నారు.నియోజకవర్గంలో డ్రైనేజ్, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.అదేవిధంగా పార్టీ ఇంచార్జీలు గ్రామాలు, వార్డుల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్6 హామీలు, సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని మంత్రి కొల్లు రవీంద్ర గారు దిశానిర్దేశం చేశారు.ఇకపోతే టౌన్, రూరల్ అనుబంధ సంఘాల నియామకాలు, అంతర్గతంగా కేఎస్ఎస్‌ల నియామకం తదితర పార్టీ వ్యవహారాలపై కూడా సమావేశంలో చర్చించారు. పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని నాయకులకు సూచించారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య) గారు, జిల్లా పార్టీ కార్యదర్శి గోపు సత్యనారాయణ, మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, కార్పొరేటర్లు మరకాని సమతా కీర్తి, దేవరపల్లి అనిత, దింతకుర్తి సుధాకర్, అన్నం ఆనంద్, చిత్తజల్లు నాగరాము, పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు రోడ్ లోాూకన్వెన్షన్ పన్షన్ హాల్ లో తోట జగన్ గారి మనవడు పుట్టిన రోజుకి హాజరై ఆశీర్వదించిన ప్రముఖ పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాసరావు, అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు





ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు గుడివాక శివరావు గారు,విక్కుర్తి రాంబాబు గారు,లాయర్ రామకృష్ణ గారు,డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్,జూఖిఎం చైర్మన్స్ యలవర్తి చిన్న,అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, సనకా బాలకృష్ణ,పులిగడ్డ చంద్ర గారు, పీరాటి రాంబాబు గరికిపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# తీర ప్రాంతంలో కనుమరుగవుతున్న మడ అడవులు

**– యథేచ్ఛగా మడ భూములు కబ్జా...**

**– చోద్యం చూస్తున్న అధికారులు.**





**మచిలీపట్నం మార్చ్ 8 లక్ష్యం న్యూస్**

తీర ప్రాంతంలో మడ అడవులు ప్రాముఖ్యత ఎంతగానో ఉంది. మడ అడవులు తీర ప్రాంతంలో పెట్టని కోట వలె సముద్రం అలలు, తుఫాన్ నుండి తీర ప్రాంతం ను రక్షిస్తాయి. సముద్ర తీర ప్రాంతంలో పెరుగుతున్న మడ అడవులు సముద్రపు అలలను నియంత్రిస్తాయి. సముద్ర తీర ప్రాంతంలో పెరుగుతున్న జీవన వైవిధ్యాన్ని రక్షిస్తాయి. అనేక సముద్ర ప్రాణులకు ఆవాసాలుగా ఉంటున్నాయి. అలాంటి మడ అడవులకు నేడు రక్షణ కరువైంది. సముద్ర తీరం ప్రాంతంలో ఎంతగానో ఉపయోగపడుతున్న సహజ సిద్ధమైన మడ అడవుల ను కబ్జాదారులు యదేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు.మచిలీపట్నం మండలంలో ప్రభుత్వ మడ భూములను కబ్జా చేస్తున్నారు. పెదపట్నం, కానూరు గ్రామంలో ప్రభుత్వ మడ అడవులను నరికి చెరువులుగా మారుస్తున్నారు. రక్షిత మడ అడవులను తొలగిస్తూ యదేచ్ఛగా ఆక్రమణకు పాల్పడుతున్నారు. కబ్జాదారుల వల్ల మడ భూములు కనుమరుగైపోతున్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాదారులు మడ భూములను ఆక్రమణలకు పాల్పడుతున్నారని అనేక విమర్శలు వినిపిస్తున్నాయి.బందరు మండలంలో 10, 280 హెక్టార్ల మడ అడవులు ఉన్నట్లు అధికార లెక్కలు చెబుతున్నాయి. అయితే వీటిని కొంతమంది కబ్జాదారులు అక్రమంగా ఆక్రమణలకు పాల్పడుతూ చెరువులుగా మారుస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల్లో ఉన్న మడభూములు 50 శాతం కు పైగా ఆ గ్రామాలకు సంబంధించిన నాయకులు ఆక్రములకు పాల్పడ్డారని అనేక ఆరోపణలు ఉన్నాయి. అధికారంలో ఉన్న పార్టీ నాయకులు మడ అడవులను నరికి చెరువులుగా మార్చి లక్షలు సంపాదిస్తున్నారు. ఇంకొంతమంది నాయకులు మడ అడవులను నరికి చెరువులుగా చేసి వాటిని అమ్ముకొని కోట్ల రూపాయలు దండుకున్నారని విమర్శలు కూడా లేకపోలేదు. ఏది ఏమైనా ప్రభుత్వ లెక్కల్లో ఉన్న మడ అడవులు ప్రస్తుతం సగానికి పైగా ఆక్రమునకు గురైంది అనటంలో సందేహమే లేదు.మచిలీపట్నం మండలంలో మడ అడవులు హాట్ స్పాట్ కేంద్రం గా కొనసాగుతున్నాయి. దాదాపు వందల ప్రాణుల జీవన వైవిధ్యం కలిగిన సంరక్షణ కేంద్రంగా మచిలీపట్నం తీర ప్రాంత మడ అడవులు ఉన్నాయి. మడ అడవులు సంరక్షణ బాధ్యతను జిల్లా అటవీ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు చూసుకోవాలి . మడ అడవులను సంరక్షించడానికి ప్రతిరోజు జిల్లా అటవీశాఖ సిబ్బంది గస్తీ నిర్వహించి ఆక్రమణలకు పాల్పడకుండా చూడాల్సి ఉంది. అయితే జిల్లా అటవీ శాఖ లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తూ ఉండటంతో గస్తీని నిర్వహించడం లేదు. ఉన్న సిబ్బంది కార్యాలయం కు పరిమితం అవుతున్నారు. ఇది అక్రమదారుల పాలిట వరంగా మారింది. దీనిని ఆసరాగా తీసుకొని ఇటీవల కొంతమంది కబ్జాదారులు పెదపట్నం, కానూరు ప్రాంతాలలో మడలను నరికి అక్రమ చెరువులు తవ్వకాలకు పాల్పడుతున్నారు. కబ్జాదారులు మడ అడవుల తొలగింపు పై రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. మడ అడవులను నరుకుతున్న సమాచారం రెవిన్యూ సిబ్బంది దృష్టికి వచ్చినా వాటిపై చర్యలు లేవు. మడ అడవులను తొలగిస్తున్న వారిపై గాని, నరకడానికి ఉపయోగించిన జెసిబి పై కానీ ఎటువంటి కేసులు నమోదు చేయటంలేదు. మడ అడవులను తొలగిస్తున్న జెసిబిను పట్టుకొని, వదిలేయటం స్థానికంగా తీవ్ర దుమారం రేగుతోంది. ప్రస్తుతం మడ చెట్లు ఉన్న ప్రాంతాన్ని పగలు, రాత్రి తేడా లేకుండా జెసిబి ను ఉపయోగిస్తూ చెరువులను తవ్వేస్తున్నారు. మచిలీపట్నం నార్త్ మండలం లో పెద్దపట్నం, కానూరు, తాళ్లపాలెం, జొన్నల వారి మోడీ,కరగ్రహారం, గిలకలదిండి, బందరు కోట ప్రాంతాలలో ఇప్పటికే కొంతమేర మడ అడవులు కబ్జా అయినట్లు, అస్సలు ప్రభుత్వ లెక్కల లో ఉండాల్సిన మడ అడవులు కంటే సగానికి పైగా ఆక్రమణకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంత మేర ప్రభుత్వ మడ అడవులు ఆక్రమణ జరిగిందో పూర్తిస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించాలి. ప్రస్తుతం ఉన్న మడ అడవులను అధికారికంగా ప్రకటించాలి. మడ అడవులను ఆక్రమించుకుని వాటిని చేపలు,రొయ్యలు చెరువులుగా మార్చి కొందరు పెద్దలు అమ్ముకోవడం, లీజుకు ఇస్తున్న వైనం అధికారం లో ఉన్న వారికి తెలియదా? అనే ప్రశ్న అనేక మందిలో కలుగుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మడ అడవులను సంరక్షించాలి. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న మడ అడవులను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, అక్రమంగా మడ అడవులను నరికి ,చెరువులుగా మారుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో టమాటా రైతుల సమస్య పరిష్కారం

## మచిలీపట్టణం, ఉయ్యూరు రైతు బజారుల్లో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు





**మోపిదేవి: మార్చి 8 లక్ష్యం న్యూస్**

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో టమాటా రైతుల సమస్య పరిష్కారమైంది. కూరగాయల పంటలకు గుర్తింపు పొందిన మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం, నాగాయతిప్ప, మోపిదేవి లంక గ్రామాల్లో నుంచి ప్రస్తుతం టమాటా దిగుబడి అత్యధికముగా ఉన్న నేపథ్యంలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారంపై ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దృష్టి సారించారు. తద్వారా శనివారం మోపిదేవి మండల టమాటా రైతులు తామే నేరుగా మచిలీపట్టణం, ఉయ్యూరు రైతు బజారుల్లో విక్రయించుకునేందుకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నిత్యానందరావు, తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరనాథ్, అవనిగడ్డ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి నల్లగట్ల రమేష్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రత్యేక స్టాల్స్ ద్వారా టమాటా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. టమాటా స్టాక్ విక్రయాలకు మార్గం సుగమం కావటంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# దుట్టా వారి వివాహా రిసెప్షన్ వేడుకలో పాల్గొని

## నూతన వధూవరులను ఆశీర్వదించిన -యువ నాయకులు సింహాద్రి వికాస్ గారు...




**కోడూరు మార్చి 8 లక్ష్యం న్యూస్**

కోడూరు మండలం, ఉల్లిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని హరిపురంకి చెందిన దుట్టా సత్యనారాయణ – శ్రీమతి విజయలక్ష్మి దంపతుల కుమారుడి వివాహా రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు దుట్టా సౌమిత్ – వైదేహి నూతన దంపతులను ఆశీర్వదించి తన శుభాశీస్సులు తెలియజేసిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారి తనయుడు యువనేత సింహాద్రి వికాస్ గారు...ఈ కార్యక్రమంలో కోడూరు జడ్పీటీసీ యాదవరెడ్డి సత్యనారాయణ, కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిశే మాధవరావు, కోడూరు 1వ సెగ్మెంట్ ఎంపీటీసీ మరియు కోడూరు టౌన్ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు బడే హేమ గంగాధర్, ఉల్లిపాలెం సర్పంచ్ గారి భర్త వెర్రి శ్రీనివాసరావు, మాజీ పిఎసియస్ చైర్మన్ కటకం కుటుంబరావు, ఉల్లిపాలెం ఎంపీటీసీ గారి భర్త సనకా రాము,




వైఎస్ఆర్సీపీ నాయకులు తిమ్మన శివకుమార్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు...

# మల్లవోలు పీఏసీఎస్ అధ్యక్షుడిగా

## ముదినేని వెంకటేశ్వరరావు బాధ్యతల స్వీకారం



**పెడన మార్చి 8 లక్ష్యం న్యూస్**

గూడూరు మండలం మల్లవోలు గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అధ్యక్షుడిగా ముదినేని వెంకటేశ్వరరావు (కొండ) ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, సహకార సంఘ సభ్యులు మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా పీఏసీఎస్ డైరెక్టర్లుగా పూల నాగరాజు మరియు అబ్రహం కూడా తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముదినేని వెంకటేశ్వరరావు రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు వంటి వ్యవసాయ అవసరాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.సంఘ అభివృద్ధి కోసం సభ్యుల సహకారంతో ముందుకు సాగుతామని డైరెక్టర్లు పూల నాగరాజు మరియు అబ్రహం తెలిపారు. కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు, రైతులు మరియు బ్యాంకు సిబ్బంది కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షుడు మరియు డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్నేహితుల మధ్య ఘనంగా కొడాలి సురేష్ బాబు

# పుట్టినరోజు వేడుకలు

**– సురేష్ బాబు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన స్నేహితుల బృందం**












**చల్లపల్లి మార్చి 8 లక్ష్యం న్యూస్**

స్నేహ మధురిమల వేదిక ప్రతినిధి ఎస్ ఆర్ వై ఎస్ పి హై స్కూల్ పూర్వ విద్యార్థి కొడాలి సురేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఉదయం ఎస్ ఆర్ వై ఎస్ పి హై స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేదిక ప్రతినిధులు పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన కేకును కొడాలి సురేష్ బాబు కట్ చేయగా పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొడాలి సురేష్ బాబు స్నేహానికి మారుపేరని ఆయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో సురుకైన పాత్ర పోషిస్తూ ముందంజలో నిలవడం అభినందనీయమన్నారు తాను ఎప్పుడూ అందరూ బాగుండాలి సంతోషంగా ఆరోగ్యవంతంగా ఉండాలి అని కోరుకునే వ్యక్తిని కొనియాడారు తనతోపాటు చదువుకున్న విద్యార్థులను మరవకుండా పేరుపేరునా చిరునవ్వుతో పలకరిస్తూ వారి పట్ల అత్యంత ప్రేమ అభిమానాలను చాటుకుంటారని తెలిపారు కొడాలి సురేష్ బాబు రాబోయే రోజులలో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఉన్నత స్థాయిలో నిలవాలని అందరూ ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ప్రతినిధులు యార్లగడ్డ శ్రీనివాసరావు కొల్లూరి కృష్ణ గోల నారాయణ ముత్యాల నాంచారయ్య ఊస లంకపల్లి శ్రీనివాసరావు గుమ్మడి రవికిరణ్ రవి వెంకట శ్రీనివాసరావు కంద్రిక రమేష్ బాబు చెరుకూరి బాలసుందర్ చిగురుపల్లి వెంగళరావు కొండవీటి నాగరాజు భక్తుల రామ కోటేశ్వరరావు మల్లికార్జున రావు దాసరి గోపికృష్ణ కేసన ఏడుకొండలు వీర్ల నీలకంఠ ప్రసాద్ కొల్లూరి రామారావు కాగిత వెంకట శివ నాగ మురళి తేళ్ల రాజేష్ పెనుమాక సద్గుణ రావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# “మహిళా దినోత్సవం సందర్భంగా పెరాలసిస్ భాదితురాలుకు ఆర్ధిక చేయూత.“



**పెడన మార్చి 8 లక్ష్యం న్యూస్**

మహిళా దినోత్సవం సందర్భంగా పెడన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పెడన ఏడో వార్డు చెందిన చేనేత కార్మికురాలు గుత్తి చౌడేశ్వరి పక్షవాతం వ్యాధి బారిన పడి మందులు సైతం కొనుగోలు చేసే పరిస్థితి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న చౌడేశ్వరి విషయం తెలిసి మానవత పెడన శాఖ అధ్యక్షుడు పేరిశెట్టి నాగరవి ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడు మందులు కొనుగోలు చేయుటకు ఆరువేల రూపాయలు మానవత ఛైర్మన్ గౌరీమాష్టారు మరియు గుత్తి కోట సుబ్బారాయుడు సమకూర్చగా పేరిశెట్టి నాగరవి చేతుల మీద అందజేయడం జరిగింది.ఈసందర్భంగా నాగరవి మాట్లాడుతూ చౌడేశ్వరి ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షను తెలియజేశారు.ఈకార్యక్రమంలో మానవత పెడన శాఖ అధ్యక్షుడు పేరిశెట్టి నాగరవి ,కార్యదర్శి కాగిత సాంబశివరావు ,కోశాధికారి కొట్టు సత్యనారాయణ ,ఛైర్మన్ గౌరీమాష్టారు ,కన్వీనర్ బెల్లంకొండ లక్ష్మణ్ ,కో కన్వీనర్ వూటుకూరి సుబ్బారావు ,సభ్యులు అసురు లీలాశంకర్ ప్రసాద్ ,బూసం సాయిబాబు ,బళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అతి చౌకగా రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ తమ కడుపు నింపుతున్న గోళ్ళ రాజేష్ ను సంతోషంగా మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్న ప్రజలు..

లక్ష్యం నంద్యాల న్యూస్ :నంద్యాల వాస్తవ్యులు,ప్రముఖ పారిశ్రామికవేత్త,సామాజికవేత్త నంద్యాల నియోజకవర్గంలో గడిచిన నాలుగు నెలల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు, సహాయ సహకారాలు, ఆర్థిక సహకారాలు అందిస్తూ వస్తున్నారు. ఒక రూపాయికి వాటర్ పాకెట్ , చిన్నపిల్లల చాక్లేట్లు కూడా రాని ఈరోజుల్లో ఎవరు ఆకలితో ఉండకూడదని మంచి సదుద్దేశంతో ప్రతి ఒక్కరికి అందుబాటులో అతి చౌకగా కడుపు నింపుకునే విధంగా వెసులుబాటును కల్పిస్తూ కేవలం ఒక్క రూపాయికే రెండు పుల్కాలు కర్రీ పప్పు, ఒక వెజిటేబుల్ బిర్యాని కర్రీ, 1 రూపాయికే జొన్న రొట్టె,పప్పు మంచి నాణ్యతతో రుచికరమైన ఆహారాన్ని ప్రజలకు అందిస్తున్నారు. ప్రజలు కూడా కేవలం ఒక రూపాయికే ఆహారాన్ని అందిస్తున్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు కేవలం ఒక రూపాయికి రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ తమ కడుపు నింపుతున్న గోళ్ళ రాజేష్ కి కృతజ్ఞతలు,ధన్యవాదాలు తమ ఆశీస్సులు అందిస్తున్నందుకు నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు గోళ్ళ రాజేష్ ఎల్లప్పుడూ ముందుంటారని తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం.. మహిళా నేతలకు ఘన సత్కారం

**అవనిగడ్డ: మార్చి 8 లక్ష్యం న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు నేతృత్వంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న సీనియర్ మహిళా నాయకురాళ్లను, వివిధ హోదాల్లో కొనసాగుతున్న మహిళా ప్రజాప్రతినిధులను కనపర్తి శ్రీనివాసరావు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. వారికి పూలమాలలు వేసి, దుశ్శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. మహిళలు రాజకీయంగా, సామాజికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ సమావేశంలో కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మహిళా శక్తికి ఉన్న అనుబంధాన్ని వివరించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావుకే దక్కుతుందని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయ చైతన్యవంతులను చేసింది తెలుగుదేశం పార్టీయేనని గుర్తుచేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఆయన వివరించారు ఆడబిడ్డల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రతి మహిళా గౌరవంగా బతికేలా మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. పార్టీ బలోపేతానికి మహిళలు చూపిస్తున్న చొరవ అభినందనీయమని, రాబోయే రోజుల్లో మహిళా విభాగం మరింత క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవం సందర్భంగా తమను ఇంతగా గౌరవించి, ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు మహిళా నేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాళ్లు అందరూ కలిసి కనపర్తి శ్రీనివాసరావును పూలమాలలతో ఘనంగా సత్కరించి, తమ కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో మహిళా కార్యకర్తలకు ఆయన ఇస్తున్న ప్రాధాన్యత పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు లకనం నాగాంజనేయులు కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లూరి బసవేశ్వర రావు పార్టీ నాయకులు మండలి రామమోహనరావు,పర్చూరి దుర్గాప్రసాద్,మెగవత్తు గోపి,దాసినేని శ్రీనివాసరావు,ముమ్మనేని నాని,దిడ్ల జానకి రాంబాబు,నాగిడి తాతారావు,మేడికొండ విజయ్,కంచర్ల ఆనంద్,నాగిడి రాంబాబు,చెన్ను గురుమూర్తి,బచ్చు రమణ,కొల్లూరి వాసు,మెరుగు సోమిరెడ్డి తదితర మహిళా నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మహిళలు దేశ ప్రగతిలో భాగస్వాములు - ఎమ్మెల్యే





**చీరాల/బాపట్ల బ్యూరో మార్చ్ 7 లక్ష్యం న్యూస్:**

చీరాల హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న మున్సిపల్ ఎయిర్ థియేటర్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య, జిల్లా జాయింట్ కలెక్టర్ భావనలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

**యత్ర నార్యస్తు పూజ్యంతే- రమంతే తత్ర దేవతాఃబి !ఎక్కడ స్త్రీలు పూజింప బడతరో,అక్కడ దేవతలు నివసిస్తారు**

సమాజ ప్రగతిలో భాగస్వాములైన మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళా శక్తికి సాటిలేదనీ, ప్రతి అడుగులో ధైర్యం, ప్రతి సంకల్పంలో దృఢత్వం వెలకట్టలేనివన్నారు.సమాజ ప్రగతిలో మహిళల పాత్ర కీలకమే కాక అద్భుతమైన మార్పుకు నాందని తెలిపారు.మన ఆడబిడ్డల భద్రత, గౌరవం మరియు సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తూ, వారి కలలు సాకారమయ్యే దిశగా అడుగులు వేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమని పేర్కొన్నారు.ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేద్దాం.. నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవుదాం అని నినాదించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్ జోసెఫ్, ఎండిఓ విజయశ్రీ, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య ఏపీఎం మధు అధికారులు కౌన్సిలర్లు కూటమి నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయిణిలను సత్కరించటం హర్షనీయం





**చీరాల మార్చి 7 లక్ష్యం న్యూస్:**

జీవితంలో అనేక విభాగాలలో సేవలందించి, ఉపాధ్యాయిణిలుగా రాణించిన మహిళామూర్తులను గౌరవించటం హర్షణీయమని చీరాల ఎమ్మెల్యే పద్దులూరి మాలకొండయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా సదస్సును యు టి ఎఫ్ బిల్డింగ్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీరాల శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూటీచర్ గా సేవలందించిన మహిళలను సత్కరించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.ఇంకా మాట్లాడుతూఅక్కగా, చెల్లిగా, తల్లిగా మహిళలు ప్రతి ఒక్కరి జీవితాల్లో చెరగిపోని ముద్ర వేస్తారనీ అలాంటి మహిళలను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు. మహిళా హక్కుల పరిరక్షణకు ప్రతి పౌరుడూ పాటు పడాలని, ప్రతి మహిళనూ గౌరవించుకోవాలనీ,మహిళా శక్తిని గౌవించుకోవడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 'మహాశక్తి' కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయడం అంటే మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి మహిళకూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళల హక్కుల కోసం ఉద్యమించాలి

## - బాగేపల్లి మహిళల వాగ్దానం

బాగేపల్లి: మార్చి 8 లక్ష్యం న్యూస్

మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని బాగేపల్లి తాలుకా మహిళలు ముక్త కంఠంతో నినదించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పురవిధుల్లో ప్రదర్శన నిర్వహించారు. శాసన సభల్లో 50 శాతం వాటా కావాలని, జనాభా దామాష ప్రకారం నిర్ణయించాలని నినదించారు. కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం బాగేపల్లి తాలుకా రెడ్ ఫ్లాగ్ ఆఫీసులో సభ జరిగింది. ఈ సభలో పలువులు వక్తలు మాట్లాడుతూ అధిక ధరల వలన మొదట ఇబ్బందికి గురైది మహిళలేనన్నారు. ఇంటా, బయటా అవమానాలు ఏదుర్కొంటున్న మహిళలు పోరాటాలు ద్వారా చట్టాలకు పదును పెట్టాలన్నారు. ఆ చట్టాలు అమలు కోసం కూడా పోరాడక తప్పదన్నారు. రోజు వారీ మాధ్యమాల్లో, దైనందిన జీవితంలో, మహిళలు పడుతున్న హింస, అణచివేత, అగుచాట్లు అంత ఇంతాకాదని, ఏన్నో అవమానాలు పడుతుందని ఈ సందర్భంగా వివిధ సంఘటనలను గుర్తు చేశారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు, సమాజంలో జరిగే ప్రతి సమస్య తాము ఏదుర్కొవలసి వస్తుందన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు కూడా ప్రజావ్యతిరేకమైతే మొదట ప్రభావం మహిళలపై పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మహిళ దినోత్సవం నాటికి కొంత మేరకైనా మహిళలకు ఊరట లభించాలని కోరుకుందమన్నారు. ఇందు కోసం ఉద్యమ బాట తప్ప, మరో మార్గం లేదన్నారు. ఈ సభలో యంయల్ పిఐ(రెడ్ ఫ్లాగ్) రాష్ట్ర కార్యదర్శి ఎన్. బసవలింగప్పా, బాగేపల్లి తాలుకా కార్యదర్శి ఆర్ యం చలపతి, మహిళ నాయకులు చౌడమ్మా, లీలమ్మా, మూజమిల్లు భాను తదితరులు ప్రసంగించారు.








## మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటేనే సమాజ ప్రగతి



మాట్లాడుతున్న న్యాయవాదులు

మాచర్ల లక్ష్యం ప్రతినిధి : మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటేనే సమాజ పురోగతి సాధ్యమౌతుందని న్యాయవాదులు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబాయి బాలిక విద్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు ప్రస్తుతం అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని, మహిళా అక్షరాస్యత కుటుంబ ప్రగతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. న్యాయవాదుల సంఘం కార్యదర్శి పి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు. మరో న్యాయవాది యండపల్లి శ్రీహరి మాట్లాడుతూ, మహిళలు తమ రక్షణ కోసం ఉన్న చట్టాలను సక్రమంగా వినియోగించుకొని తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది షేక్ ఖాసిం, పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ నేత కనపర్తి శ్రీనివాసరావు మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు

**అవనిగడ్డ: మార్చి 8 లక్ష్యం న్యూస్**

విశ్వనాథపల్లి పీఏసీఎస్ (గ్రాూజూ) అధ్యక్షులు తోట సాంబశివరావు కుమార్తె స్వాతి, శరత్ ల వివాహ వేడుక అవనిగడ్డలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తెలుగుదేశం పార్టీ నేత కనపర్తి శ్రీనివాసరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు హాజరయ్యారు.కళ్యాణ వేదికపై నూతన వధూవరులను వారు ప్రత్యేకంగా అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ వేడుకలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు,పర్చూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కీర్తి హాస్పటల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం





**చల్లపల్లి డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

చల్లపల్లి మరియు పరిసర ప్రాంత ప్రజలందరికీమన లికీర్తి హాస్పిటల్లి చల్లపల్లి నందు డాక్టర్ .నల్లపనేని కీర్తి (స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణురాలు) మరియు డా॥ కోటేశ్వరి , డా॥శ్రావణి గైనకాలజిస్ట్ లు కలిసి వారి ఆధ్వర్యములో మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8 వ తేదీన అనగా ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సుమారుగా 60 మంది మహిళలకు ఉచితంగా డాక్టర్ కన్సల్టేషన్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ మరియు క్యాన్సర్ కు సంబంధించిన పాప్స్మియర్ వంటి టెస్టులు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలను చేయించుకొనగా వైద్యులు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు సలహాలు అందించారు

# చీరాలలో ఏసీబీ సోదాలు




**బాపట్ల బ్యూరో మార్చ్ 7 లక్ష్యం న్యూస్:**

గిద్దలూరులో గతంలో సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించి ప్రస్తుతం సస్పెన్షన్ లో ఉన్న కృష్ణమోహన్‌రావు, వారి బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నారు. వివరాల్లోకి వెళితేచీరాలలో శనివారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. పేరాల జక్కావారి వీధిలో నివాసం ఉంటూ గతంలో గిద్దలూరులో ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్‌గా, సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన కృష్ణమోహన్‌రావు ఇంట్లో, వారి బంధువులు ఇండ్లలో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు.ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చీరాలతో పాటు పలు ప్రాంతాల్లో కృష్ణమోహన్‌రావుకు సంబంధించిన బంధువుల ఇళ్లలో కూడా అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు.ప్రస్తుతం కృష్ణమోహన్‌రావు సస్పెన్షన్‌లో ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కేంద్రాలను సందర్శించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి



మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి గారు, కృష్ణాజిల్లా ఱజమీా చైర్మన్, మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ గారితో కలిసి మచిలీపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ "ఉద్యమి" సభ్యత్వ నమోదు కేంద్రాలను సందర్శించారు.

ఈ సందర్భంగా మచిలీపట్నం పట్టణంలోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరాలను ఎంపీ బాలశౌరి గారు పరిశీలించి, సభ్యత్వ నమోదు ప్రక్రియ ఎలా జరుగుతున్నదో తెలుసుకున్నారు. సభ్యత్వ నమోదు కోసం మిగిలి ఉన్న సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో కార్యకర్తలు మరింత చురుకుగా పని చేసి ఎక్కువ మందిని ఉద్యమి సభ్యత్వంలో చేర్చాలని సూచించారు.

ఈ సందర్భంగా సందర్శించిన సభ్యత్వ నమోదు కేంద్రాలు:

1. 11వ డివిజన్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సాయం శివయ్య ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరం
2. 8వ డివిజన్ ఆర్టీసీ కాలనీ వద్ద కర్రి మహేష్ ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరం
3. కోనేరు సెంటర్ నగర అధ్యక్షులు గడ్డం రాజు ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరం
4. 2వ డివిజన్ డీమార్ట్ వద్ద ఈవెన మణిబాబు ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరం
5. 1వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ రింగ్ వద్ద వంపుగడవల చౌదరి ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరం

ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి గారు మాట్లాడుతూ, జనసేన పార్టీ చేపట్టిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

# చల్లపల్లి రైతు బజార్ పరిశీలన



- పరిశీలించిన నియోజవర్గ ప్రత్యేక అధికారి సాయిబాబు....
- టమాటా కిలో 13 కి అమ్మకాలు...
- సంతృప్తి వ్యక్తం చేసిన టమాటా రైతులు....

చల్లపల్లి....
అవనిగడ్డ నియోజవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు ఆదివారం చల్లపల్లి రైతు బజార్నీ పరిశీలించడం జరిగింది. ఽశీఎశీశీ అమ్మకాల గురించి రైతు బజార్ లొ అమ్మే రైతులని అడిగి తెలుసుకున్నారు. టమాట కిలో రూ. 13 లకు అమ్ముతున్నామని సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఎస్టీ రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ




రైతులకు బ్యాటరీ స్ప్రేయర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మాచర్ల పట్టణంలోని వీవీఎన్ గార్డెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ, భారతీయ వరి పరిశోధన సంస్థ (ఐసిఏఆర్) ఆధ్వర్యంలో షెడ్యూల్ తెగల ఉప ప్రణాళిక పథకం కింద వ్యవసాయ ఇన్‌పుట్స్ పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన ఎస్టీ రైతులకు 400 బ్యాటరీ స్ప్రేయర్లు, 400 టార్పాలిన్ పట్టాలను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు, మాచర్ల సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వి. జగదీశ్వర రెడ్డి, భారతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డా. ఎం.బి.బి. ప్రసాద్ బాబు, డా. ఎం.ఎస్. అనంత, డా. వై. శ్రీధర్, నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల వ్యవసాయ అధికారులు డి. పాప కుమారి, టి. బాలాజీ గంగాధర్, వై. అమీర్ రెడ్డి, కె. లక్ష్మా రెడ్డి, పి. నరసింహా రావు, స్థానిక నాయకులు, రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.
# సివిల్ జడ్జి ఐ.స్వాతి




**చిలకలూరిపేట, మార్చి - 08 (లక్ష్యం న్యూస్ )**
నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఐ. స్వాతి పిలుపునిచ్చారు. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో ఉన్న అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సులో జడ్జి స్వాతి మాట్లాడుతూ, గతంలో మహిళల పట్ల సమాజంలో వివక్ష ఉండేదని గుర్తు చేశారు. ఒకప్పుడు ఆడపిల్ల పుట్టిందని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడే దుస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆమె పేర్కొన్నారు. నేటి సమాజంలో ఆడపిల్లలు తమ ప్రతిభతో అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో పురుషుల కంటే మహిళలే అన్ని రంగాల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తారని జడ్జి స్వాతి ధీమా వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధికి దోహదపడే గొప్ప కార్యక్రమాల్లో మహిళలు క్రియాశీలక పాత్ర పోషిస్తారని ఆమె సూచించారు. మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు,మహిళలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవ సమ్మేళనం ప్రభుదాసు జీవితం



**(టంగుటూరు) కొండేపి మార్చి 7 లక్ష్యం న్యూస్:**
దేవుని సేవతో పాటు ఆపదలో ఉన్న అన్నార్తులని ఆదుకుని మానవత సేవలు అందించిన పునీతులు పాస్టర్ ప్రభుదాస్ అని పలువురు వక్తలు ప్రశంసించారు. ఆదివారం టంగుటూరు లోనిన్యూ లైఫ్ సంఘ వార్షికోత్సవంలో పాస్టర్ ప్రభుదాస్ జ్ఞాపకార్థం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్యంగా పాస్టర్ ప్రభుదాసు ట్రాన్సలేటర్‌గా అందించిన సేవలను గుర్తుచేశారు. అలానే కారుణ్య సేవా పరిచర్య ద్వారా అవసరంలో ఉన్న వారికి సహకారం అందించారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని న్యూ లైఫ్ హోలీ మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ డాక్టర్ సుదర్శన్ బాబు అధ్యక్షత వహించగా, ఎస్తేర్ ప్రభుదాస్, అమృత సుదర్శన్, రాజీవ్, సుహాస్, డాక్టర్ విజయకిరణ్, కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు, యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా శక్తికి నిలువెత్తు రూపం - ప్రత్తిపాటి వెంకట కుమారి



**చిలకలూరిపేట, మార్చి - 08 (లక్ష్యం న్యూస్)**
ఆమె నడకలో నిశ్చయం,ఆమె మాటలో నిజాయితీ. ఇచ్చిన మాట తప్పని నైజం, వెనకడుగు వేయని ధైర్యం ఆమె సొంతం. రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ, ప్రజల కష్టాల్లో పాలు పంచుకుంటూ ప్రత్తిపాటి వెంకట కుమారి నేడు నియోజకవర్గంలో మహిళా నాయకత్వానికి ఒక దిక్సూచిగా నిలుస్తున్నారు.

**మడమ తిప్పని పోరాట పటిమ**
సాధారణంగా రాజకీయాల్లో ఒడిదుడుకులు సహజం, కానీ వెంకట కుమారి ఎదురయ్యే ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారు.మాట ఇచ్చారంటే అది నెరవేరాల్సిందే అనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించారు. ఎవరైనా ఆపదలో ఉండి ఆమె దరిచేరితే, వారు ఏ వర్గానికి చెందిన వారైనా సరే, అభయమిచ్చి ఆదుకోవడంలో ఆమె ముందుంటారు.

**మహిళా లోకానికి స్ఫూర్తిప్రదాత**
కేవలం నాయకురాలిగానే కాకుండా, నియోజకవర్గంలోని మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో ఆమె కృషి అమోఘం. ఇంట్లో ఉండే మహిళలు సైతం సామాజిక బాధ్యతల్లో పాలు పంచుకునేలా ఆమె ప్రోత్సహిస్తున్నారు. మహిళలకు ఏ సమస్య వచ్చినా 'నేనున్నానంటూ' భరోసా ఇస్తూ, వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నారు.

# ఘనంగా నియోజకవర్గ స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహిళా అధికారిణిలకు ఘనంగా సన్మానం



అవనిగడ్డ మార్చి 8 లక్ష్యం న్యూస్
అవనిగడ్డలో నియోజకవర్గ స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ తుంగల సుమతీదేవి, స్వచ్ఛ ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధారాణి, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లి ఎంపీడీఓలు మరియాదేవి, జంగం స్వర్ణభారతి, ఏ.ఏ.ఆనంద కుమారి, చల్లపల్లి ఇంచార్జి తహసీల్దార్ శ్రీలత, ఘంటసాల ఎస్ఐ వేమన చందన, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ పర్వీన్ సుల్తానా, ఐసీడీఎస్ సూపర్ వైజర్ షెహనాజ్, విశ్రాంత ఉపాధ్యాయినిలు, మహిళా సమాఖ్య అధ్యక్షులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా అధికారిణులు మాట్లాడుతూ మహిళలు చైతన్యం కావలసిన ఆవశ్యకత, భావితరాలను క్రమశిక్షణతో పెంచాల్సిన బాధ్యత వివరించారు. అతిధులుగా విచ్చేసిన నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఏపీపీ కర్రా సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్భంగా అతిధులను ప్రత్యేక అధికారి సాయిబాబు సత్కరించారు. కార్యక్రమంలో నాగాయలంక ఎంపీడీఓ చంద్రశేఖర్, ఆరు మండలాల ఎంఈఓలు జీఎన్ బీ గోపాల్, ఏవీ రమణ, అన్నపరెడ్డి పిచ్చియ్య, టీవీఎం రాందాస్, అన్నపరెడ్డి రామారావు, కమ్మెల నాంచారయ్య, ఉపాధ్యాయినులు, నియోజకవర్గంలోని ఆరు మండలాల డ్వాక్రా ఏపీఎంలు, సీసీలు, మండల మహిళా సమాఖ్య కార్యాలయాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా 4,971 స్వయం సహాయక సంఘాలకు చెందిన 31,470మంది సభ్యులకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, ఉన్నతి, సీఐఎఫ్ తదితర రూ.269కోట్ల 93లక్షల రుణాల జారీకి సంబంధించిన చెక్ ఆవిష్కరించారు.

# మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్నదే చంద్రబాబు ధృఢ సంకల్పం.

## మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి.

**- 2025-26లో లక్షమందిని, 2026-27లో 5 లక్షలమందిని పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్న ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా మహిళలు తమ ఆలోచన, పనితీరు మెరుగుపరుచుకోవాలి.**
**-చట్టసభల్లో 33% రిజర్వేషన్ల అమలుతో భవిష్యత్ లో డ్వాక్రా సభ్యులూ ఎమ్మెల్యేలు అవుతారు**
**- స్వయం సహాయక సంఘాల మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని 116 సంఘాలకు రూ.22.33 కోట్ల విలువైన నగదు చెక్కులు అందచేసిన ప్రత్తిపాటి**
**- ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందించిన ప్రత్తిపాటి.**



చిలకలూరిపేట మార్చి - 08 (లక్ష్యం న్యూస్ )
కూటమిప్రభుత్వం తీసుకొచ్చే లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర ఆదాయం పెరిగి స్త్రీ శిశు సంక్షేమం రెట్టింపవుతుందని, రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని భవిష్యత్ లో అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి విరివిగా వినియోగించానలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి స్పష్టంచేశారు.స్వయం సహాయకసంఘాల ఆధ్వర్యంలో డీ ఆర్ డీఏ విభాగం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఏ.ఎమ్.జీ ఆడిటోరియంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి, తొలుత మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందచేశారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన 22.33 కోట్ల విలువైన స్వయం సహాయక రుణాల నగదుచెక్కుల్ని 116 సంఘాలకు అందచేశారు. అనంతరం ప్రత్తిపాటి ఎస్.హెచ్.జీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమం తర్వాత మీడియాతో మాట్లాడారు.2025-26లో లక్షమంది మహిళల్ని పారిశ్రామికవేత్తల్ని చేయాలని, 2026-27 నాటికి ఆ సంఖ్యను 5 లక్షలకు పెంచాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని ప్రత్తిపాటి తెలిపారు.రాష్ట్ర స్వయం సహాయక సంఘాల్లోని ప్రతి సభ్యురాలు ఎంతో పారదర్శకంగా, నిజాయితీతో వ్యవహరించాలని, నియోజకవర్గంలో 4,013 గ్రూపులున్నాయని, ప్రతి సభ్యురాలు పారిశ్రామికవేత్తగా ఎదిగేలా ఆలోచ చేయాలని ప్రత్తిపాటి సూచించారు.ప్రభుత్వం ఇంటికో మహిళా పారిశ్రామికవేత్త నినాదంతో ముందుకు వెళ్తున్న నేపథ్యంలో ఏ విధంతా తాము తమను మెరుగుపరుచుకుంటే పారిశ్రామికవేత్తలుగా మారతామో సభ్యురాళ్లు ఆలోచించుకోవాలన్నారు.ప్రతి సభ్యురాలికి ప్రభుత్వ పథకాలు నిర్ణయాలపై సరైన అవగాహన ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పుచేస్తే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు.

**భవిష్యత్ లో డ్వాక్రా సభ్యులు కూడా ఎమ్మెల్యేలు అవుతారు.**
చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు మహిళల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని, భవిష్యత్ లో చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేయనున్నారని ప్రత్తిపాటి చెప్పారు. స్థానిక సంస్థలకే పరిమితమైన మహిళా రిజర్వేషన్ ను కూటమిప్రభుత్వం చట్టసభలకు కూడా వర్తింపచేయనుందని, 2029 ఎన్నికల్లో ఇది తప్పకుండా అమలవుతుందని, డ్వాక్రా సభ్యులు కూడా ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశాలున్నాయి అని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో స్త్రీలకు కూడా సరిసమాన ప్రాధాన్యత ఉందని, ఈ ప్రభుత్వం వచ్చాకే ఆడబిడ్డలకు నిజమైన స్వేచ్ఛా, ఆర్థిక స్వాతంత్ర్యం లభించాయన్నారు. డీఎస్సీ ద్వారా 7955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 953 మంది యువతులకు కానిస్టేబుల్ ఇచ్చిందన్నారు. ప్రతి రంగంలోనూ మహిళల ప్రాధాన్యత, ప్రాతినిధ్యం బాగా పెరిగాయన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
మహిళల ఉజ్వల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఆదివారం మాచర్ల ఎంపీడీవో కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సఖి వన్ స్టాప్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలను శక్తివంతులుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు రాజకీయంగా సమాన రిజర్వేషన్లు, డ్వాక్రా సంఘాల ఏర్పాటు, దీపం పథకం అమలు, ఆస్తిలో సమాన హక్కులు వంటి మహిళా సాధికారతకు దోహదపడిన నిర్ణయాలు తెలుగుదేశం పార్టీ పాలనలోనే సాధ్యమయ్యాయని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఆర్థికంగా తోడ్పడేలా ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి బ్యాంకు రుణాలు వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పల్నాడు జిల్లాలోనే మొదటిసారిగా నియోజకవర్గ స్థాయిలో సఖి వన్ స్టాప్ సెంటర్‌ను మాచర్లలో ఏర్పాటు చేయడం ఆనందదాయకమని చెప్పారు. అనంతరం వివిధ రంగాల్లో విజయవంతంగా ముందుకు సాగుతున్న మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ



సఖి వన్ స్టాప్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ఉమాదేవి, కమిషన్ వేణుబాబు, ఎంపీడీవో ఫణీకుమార్ నాయక్, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, సీడీపీవో కృష్ణవేణి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి అండగా నిలిచిన మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి





- 20 రోజుల క్రితం తన దృష్టికి వచ్చిన సమస్యను సీఎంవో కార్యాలయ వర్గాల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం సాయం అందేలా చేసిన ప్రత్తిపాటి
- ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.9 లక్షల ఎల్.వో.సీని కిడ్నీ వ్యాధిగ్రస్తుడు సాయి తల్లికి అందచేసిన ఎమ్మెల్యే
- వైద్యచికిత్స అందిస్తున్న ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి, బాధితుడు కోలుకునేవరకు మెరుగైన వైద్యం అందించాలని సూచించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట మార్చి - 08 (లక్ష్యం న్యూస్)**

పట్టణంలోని 6 వార్డు (ఎన్టీఆర్ కాలనీ)కి చెందిన కిడ్నీ బాధితుడు గుంటూరు సాయి అనారోగ్య సమస్యను అతని తల్లి, ఇతర కుటుంబసభ్యులు తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే ప్రభుత్వాన్ని సంప్రదించి, సీఎంవో కార్యాలయ సిబ్బందితో మాట్లాడటం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బాధితుడి ఆరోగ్య సంరక్షణకోసం,నాణ్యమైన వైద్యసేవల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.9 లక్షల ఎల్. వో.సీని ప్రత్తిపాటి శనివారం సాయి తల్లి గుంటూరు రమాదేవికి అందించారు.ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, చిన్న వయసులోనే సాయి రెండు కిడ్నీలు దెబ్బతిని, మంచానికే పరిమితం కావడం బాధాకరమన్నారు. బాధితుడికి తండ్రి లేరని, తల్లి రెక్కల కష్టమే ఆ కుటుంబానికి ఆధారమని, ఈ పరిస్థితుల్లో వారికి అండగా నిలుస్తామని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. అలానే పురుషోత్తమపట్నం కు చెందిన కాటేరు లక్ష్మీ కు 2లక్షల రూపాయల ఎల్.వో.సి. నీ అందజేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పసుమర్రు గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టండి - ఆటోనగర్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి.

- మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి.
- పసుమర్రు ప్రజల తాగునీటి అవసరాలకు బొప్పూడి లిఫ్ట్ నుంచి స్థానిక చెరువును నీటితో నింపండి.
- ఆటోనగర్ కార్మికులు లేవనెత్తిన సమస్యలు రోజుల వ్యవధిలో పరిష్కారం కావాలి.
- సంకురాత్రి పాడు గ్రామాభివృద్ధి పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి.
- ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మాజీమంత్రి ప్రత్తిపాటి.



చిలకలూరిపేట ఫిబ్రవరి-08 (లక్ష్యం న్యూస్ )

పసుమర్రు ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం, వేసవిలో ఎదురయ్యే నీటిఎద్దడి దృష్ట్యా ఇప్పుడే గ్రామంలోని చెరువును నీటితో నింపాలని, బొప్పూడి లిఫ్ట్ నుంచి నీటిని తరలించేలా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులకు సూచించారు. శనివారం ఆయన తన నివాసంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పసుమర్రు గ్రామస్తులు ప్రత్తిపాటిని కలిసి గ్రామాభివృద్ధి, ఇతర సమస్యలు తెలియచేస్తూ వినతిపత్రం అందించారు. వారి వినతిని పరిశీలించిన ప్రత్తిపాటి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారుల్ని ఆదేశించారు. తాగునీటి సమస్య లేకుండా గ్రామంలోని చెరువును వెంటనే నీటితో నింపాలని పంచాయతీ, ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బందికి సూచించారు. సీఎస్సార్ నిధులతో ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

**ఆటోనగర్ సమస్యల్ని రోజుల వ్యవధిలో పరిష్కరించండి..**

ఆటోనగర్ కార్మికులకు స్థానికంగా కేటాయించిన ప్లాట్లలో కొలతలు తేడాలున్నాయని, హద్దులు సరిగా లేనందున సమస్యలు వస్తున్నాయని, రెండో ఫేజ్ లో రోడ్లు , కాలువలు నిర్మించాల్సి ఉందని, నీటి అవసరాలకోసం బోర్లు వేయించాలని, ఆటోనగర్ ప్రవేశంలో ప్రత్యేక స్వాగతద్వారం (అర్చీ) నిర్మించాలని స్థానిక కార్మికులు ప్రత్తిపాటిని కోరారు. తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలియచేస్తూ వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి ప్లాట్ల హద్దుల సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని మండల సర్వేయర్ ప్రసాద్ కు సూచించారు, ఆటోనగర్ లో బోర్లు వేయాలని ఆసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల్ని కోరాకు. ప్రత్తిపాటి విజ్ఞప్తిపై వారు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే బోర్లు వేస్తామని చెప్పారు. ఆర్చీ నిర్మాణం.. రోడ్లు, కాలువల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి, స్థానిక మున్సిపాలిటీ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావులకు సూచించారు. ఆటోనగర్ కార్మికులు చెప్పిన సమస్యలన్నీ రోజుల వ్యవధిలోనే పరిష్కారం కావాలన్నారు.

**గతేడాది తలెత్తిన తాగునీటి సమస్యలు ఈ ఏడాది పునరావృతం కాకూడదు..**

పట్టణ ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించిన ప్రత్తిపాటి.. చిన్నచిన్న సమస్యలను యంత్రాంగం అశ్రద్ధ చేయడం తగదని, మంచినీరు, రోడ్లు, పారిశుధ్య నిర్వహణా లోపాలు వంటి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టంచేశారు. మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజల తాగునీటి సమస్యపై వెంటనే దృష్టి సారించాలని, గతేడాది తలెత్తిన నీటిసరఫరాలో ఏర్పడిన లోపాలు మరలా ఈ ఏడాది ఎక్కడా పునరావృతం కాకూడదని ప్రత్తిపాటి ఆదేశించారు. నాదెండ్ల మండలం సంకురాత్రి పాడు గ్రామంలో సీసీరోడ్లు, ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని, శ్మశానికి వెళ్లే దారిలో వాగుపైన రూ.22 లక్షలతో నిర్మించే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు ప్రత్తిపాటికి వినతిపత్రం అందించారు. గ్రామస్తులు చెప్పిన అభివృద్ధి అంశాలపై వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

# మహిళా మాతలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

## - డాక్టర్ గరికపాటి వరలక్ష్మి

## - గర్భిణీలకు ఆరోగ్య సూచనలు.

**చిలకలూరిపేట మార్చి - 08 (లక్ష్యం న్యూస్)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గర్భిణీ స్త్రీల సంరక్షణపై వరలక్ష్మి ఫెర్టిలిటీ అండ్ మెటర్నిటీ వైద్యులు డాక్టర్ గరికపాటి వరలక్ష్మి ప్రత్యేక అవగాహన కల్పించారు. ఒక మహిళ జీవితంలో గర్భధారణ అనేది అత్యంత కీలకమైన మరియు మధురమైన ఘట్టమని, ఈ సమయంలో తీసుకునే జాగ్రత్తలే కాబోయే బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తాయని ఆమె పేర్కొన్నారు.


**ఆహారపు అలవాట్లు - పాటించాల్సిన నియమాలు**

గర్భిణీలు 'ఇద్దరి కోసం తినాలి' అనే పాత నమ్మకం కంటే, పోషక విలువలున్న ఆహారం తినాలి అనే సూత్రం పాటించాలని డాక్టర్ వరలక్ష్మి సూచించారు.సమతుల్య ఆహారం: రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, తాజా పండ్లు, పప్పుధాన్యాలు మరియు పాలు తప్పనిసరిగా ఉండాలి.ప్రోటీన్ మరియు కాల్షియం: శిశువు ఎదుగుదల కోసం గుడ్లు, సోయా, పనీర్ వంటి ప్రోటీన్ అధికంగా ఉండే పదార్థాలు తీసుకోవాలి.ద్రవ పదార్థాలు: డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు, కొబ్బరి నీళు లేదా తాజా పండ్ల రసాలు తాగాలి.నివారించాల్సినవి అధికంగా కెఫీన్ (కాఫీ, టీ), జంక్ ఫుడ్, నిల్వ ఉంచిన పదార్థాలు మరియు మితిమీరిన మసాలాలకు దూరంగా ఉండాలి.జీవనశైలి మరియు జాగ్రత్తలు

ఆరోగ్యకరమైన ప్రసవం కోసం కేవలం ఆహారమే కాకుండా జీవనశైలిలో కూడా మార్పులు అవసరమని ఆమె వివరించారు.క్రమం తప్పని పరీక్షలు డాక్టర్ సూచించిన సమయానికి స్కానింగ్‌లు మరియు రక్త పరీక్షలు చేయించుకోవాలి.వ్యాయామం నిపుణుల సలహాతో తేలికపాటి నడక మరియు యోగా చేయడం వల్ల ప్రసవ సమయంలో ఇబ్బందులు తగ్గుతాయి.నిద్ర మరియు విశ్రాంతి కనీసం 8 గంటల ప్రశాంతమైన నిద్ర అవసరం. ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల శిశువుకు రక్త ప్రసరణ మెరుగ్గా ఉంటుంది.మానసిక ఆరోగ్యం గర్భిణీలు ఎప్పుడూ ఉల్లాసంగా ఉండాలి. ఒత్తిడికి లోనవ్వకుండా పుస్తకాలు చదవడం, సంగీతం వినడం వంటివి అలవాటు చేసుకోవాలి.ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం బాగుంటుంది. ముఖ్యంగా గర్భిణీలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా



ఉంటూ, సరైన పోషకాహారం తీసుకుంటేనేఆరోగ్యవంతుడైన బిడ్డకు జన్మనివ్వగలరు.డాక్టర్ గరికపాటి వరలక్ష్మి ఈ మహిళా దినోత్సవం వేళ, మాతృత్వాన్ని గౌరవిస్తూ ప్రతి గర్భిణీ స్త్రీకి మెరుగైన వైద్యం మరియు అవగాహన అందించడమే తమ ఆసుపత్రి లక్ష్యమని డాక్టర్ వరలక్ష్మి ఈ సందర్భంగా




## మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం.

## విద్యావేత్త మహ్మద్ షాహీన

చిలకలూరిపేట, మార్చి - 08 (లక్ష్యం న్యూస్)

ఆక్స్‌ఫర్డ్ ఐఐటి స్కూల్ డైరెక్టర్ మహ్మద్ షాహీన విద్య మరియు సేవా రంగాల్లో తనదైన ముద్ర వేస్తూ అనేకమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నజీర్ అహ్మద్, సమీవున్ దంపతుల కుమార్తె అయిన ఆమె, సమాజంలో మహిళల ఉన్నతికి వారధిలా మారారు. ముఖ్యంగా బాలికల విద్య కోసం ప్రత్యేక క్యాంపస్‌ను ఏర్పాటు చేసి, వారి భద్రతకు, ఆత్మవిశ్వాసానికి పెద్దపీట వేస్తున్నారు.ఆమె సేవల్లోని ముఖ్యాంశాలు మానవత్వం వందలాది మంది ఒంటరి తల్లిదండ్రుల సింగిల్ పేరెంట్ పిల్లలకు ఫీజు రాయితీలు మరియు ఉచిత విద్యను అందిస్తూ అండగా నిలుస్తున్నారు.విలువల విద్యాబోధన కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, ప్రేమతో కూడిన క్రమశిక్షణను నేర్పిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు.స్ఫూర్తిదాయక నాయకత్వం: మహిళలు సంకల్పిస్తే అసాధ్యం ఏదైనా సుసాధ్యమని నిరూపిస్తూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ఎందరో ఆడపిల్లల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు.

# నారీ సమ్మాన్ పురస్కారం అందుకున్న డా. సాంబేలు శాంతిబాయి




నారీ సమ్మాన్ పురస్కారం అందుకుంటున్న డా. సాంబేలు శాంతిబాయి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

ప్యాన్ ఇండియా సోషియో కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్లకు చెందిన యూటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు, వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ చైర్మన్ డా. సాంబేలు శాంతిబాయి 'నారీ సమ్మాన' పురస్కారాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో హర్యానా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల గవర్నర్ బండారు దత్తాత్రేయ, సినీ నటుడు అద్దంకి రాజా, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి తదితర ప్రముఖులు పాల్గొని ఆమెకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డా. శాంతిబాయి తన ప్రసంగంతో పాటు చక్కని పాటలు పాడి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. ఆమె బహుముఖ ప్రజ్ఞను గుర్తిస్తూ ఆమె పేరిట ప్రత్యేక మ్యాగజైన్‌ను విడుదల చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డా. శాంతిబాయి స్వయంగా రచించి పాడిన పాటను గవర్నర్ బండారు దత్తాత్రేయ విడుదల చేసి ఆమెను అభినందించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆమె ప్రతిభను ప్రశంసించారు.

## మాచర్ల డివిజన్ కార్యాలయంలో

# మహిళా దినోత్సవ వేడుకలు



మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న అధికారులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాచర్ల డివిజన్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ డా. ప్రత్తిపాటి విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బందికి ఆయన మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి ప్రసంగించారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూతలపాటి సింగయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. రామయ్య, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ జి. చంద్రశేఖర్, మాచర్ల రూరల్ ఇన్‌చార్జి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్. కోటేశ్వరరావు, డివిజన్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# పన్నుల వసూలు - డి ఎల్ పి ఓ పరిశీలన



**(సింగరాయకొండ) కొండేపి మార్చి 7 లక్ష్యం న్యూస్:**

సింగరాయకొండ మండల పరిధిలోమూలగుంటపాడు పంచాయతీలో ఇంటి పన్నుల వసూలు కార్యక్రమాన్ని డి ఎల్ పి ఓ, ఆర్.పద్మ పరిశీలించారు. గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటి పన్నుల (హౌస్ ట్యాక్స్) వసూలు కార్యక్రమాన్ని ఒంగోలు డివిజినల్ పంచాయతీ అధికారి ఆర్. పద్మ పర్యవేక్షించారు. పంచాయతీ పరిధిలో పన్నుల వసూలు పరిస్థితి, రికార్డులు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను ఆమె పరిశీలించారు.గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలుకావాలంటే ప్రజలు ఇంటి పన్నులు సమయానికి చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పన్నుల వసూళ్లలో పారదర్శకత పాటిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని పంచాయతీ సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మూలగుంటపాడు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కొత్త రామయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల



తెనాలి మార్చి 8 ( లక్ష్యం న్యూస్ ,డెల్టా బ్యూరో ) మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కొత్త రఘురామయ్య కాంస్య విగ్రహాన్ని ఆదివారం తెనాలి బండ్ పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ కొత్త రఘురామయ్య, ముగ్గురు ప్రధాన మంత్రుల వద్ద పనిచేశారని, దేశాన్ని ప్రేమించే వ్యక్తిగానే కాకుండా తెనాలి ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేశారని, డాక్టర్ కొత్త రఘురామయ్య విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సంఘం జాగర్లమూడి కి చెందిన రఘురామయ్య గురించి తన తాతయ్య నాయనమ్మ గొప్పగా చెప్పేవారు అని అన్నారు. విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన కుటుంబ సభ్యులతో పాటు వారికి సహకరించిన వారందరినీ అభినందిస్తున్నానని అన్నారు.

# వైసీపీని వీడి.. టిడిపిలో చేరి...!







**కొండేపి మార్చి 7 లక్ష్యం న్యూస్:**
మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో వైసిపిని విడిచిపెట్టి, టిడిపిలోకి దళిత కుటుంబాలు చేరాయి. వివరాల్లోకి వెళితే తూర్పు నాయుడుపాలెం మంత్రి క్యాంపు కార్యాలయంలో డిఎస్ బీవీ స్వామి సమక్షంలో టీడీపీలోకి వైసీపీ కార్యకర్తలు చేరారు. మండలంలోని చిమట గ్రామానికి చెందిన 14 ఎస్సి కుటుంబాలను పసుపు కండువాలు కప్పుకున్నాయి.సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి టిడిపిలో చేరుతున్నారని మంత్రి పేర్కొన్నారు.దళితుల్ని లోక్ సభ, శాసనసభ స్పీకర్లుగా చేసిన ఘనత టీడీపీదైతే, దళితుల్ని చంపి డోర్ డెలివరీలు, శిరో ముండనాలు చేసిన నీచ చరిత్ర వైసీపీదని మంత్రి ఎద్దేవా చేశారు.గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు.నేడు కూటమి ప్రభుత్వం19 నెలల పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.పేదల విద్య, వైద్యం, ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నాంమంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# కలెక్టర్ కృతికా శుక్లా చేతుల మీదుగా ఉత్తమ మహిళా పురస్కారం అందుకున్న

## అసిస్ట్ అసోసియేట్ డైరెక్టర్ జె. విష్ణుప్రియ



**చిలకలూరిపేట, మార్చి – 08 (లక్ష్యం న్యూస్)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో చిలకలూరిపేట కేంద్రంగా పనిచేస్తున్న అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ అసోసియేట్ డైరెక్టర్ జె. విష్ణుప్రియ ప్రత్యేక గౌరవాన్ని అందుకున్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా అసిస్ట్ సంస్థ ద్వారా చేపట్టిన వివిధ రకాల సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ, సమాజ మార్పులో కీలక పాత్ర పోషిస్తున్నందుకు గాను ఆమెను ఉత్తమ మహిళా పురస్కారానికి ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా చేతుల మీదుగా విష్ణుప్రియ ఘనంగా సన్మానం పొంది, అవార్డును అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళా సాధికారత మరియు అణగారిన వర్గాల కోసం అసిస్ట్ సంస్థ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో జిల్లా అభివృద్ధికి తోడ్పడతానని విష్ణుప్రియ ఆకాంక్షించారు.

# ఈ నెల 9వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం..

## - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం: మార్చి 8,
ఈ నెల 9వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక– కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయికావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి.- మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి

**- గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు రాజకీయాల్లో మహిళల క్రియాశీలకతతోనే ప్రగతి సాధ్యం.**
**- ఆస్తిహక్కు,ప్రత్యేక మహిళా విశ్వవిద్యాలయం నిర్ణయాలతో ఎన్టీఆర్ మహిళా పక్షపాతిగా పేరొందారు.**
**- తెలుగు మహిళల శక్తియుక్తుల్ని ప్రపంచానికి పరిచయం చేసిన నాయకుడు చంద్రబాబు**
**- 2024 ఎన్నికల్లో మహిళలు కసితో పనిచేసినందునే కూటమికి తిరుగులేని విజయం దక్కింది**
**- ఒయాసిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి**
**- పేద మహిళలు, విద్యార్థినులకు సంస్థ సమకూర్చిన కుట్టుమిషన్లు, సైకిళ్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి.**











చిలకలూరిపేట మార్చి – 08 (లక్ష్యం న్యూస్)
రాష్ట్రప్రగతి మరింత వేగం పుంజుకోవాలంటే చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని, ఆ ఆలోచన సాకారం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒయాసిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాల్లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రత్తిపాటి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒయాసిస్ స్వచ్ఛంద సంస్థ సమకూర్చిన కుట్టుమిషన్లు, సైకిళ్లను ప్రత్తిపాటి స్వయంగా మహిళలకు, విద్యార్థినులకు అందచేశారు. అనంతరం సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

**2029 నాటికి చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుంది.**

2029 ఎన్నికల్లో చట్టసభల్లో సీట్ల సంఖ్య పెరగనున్నందున మహిళలకు ఎక్కువ అవకాశాలు లభిస్తాయని, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లు 33 శాతానికి పెంచడపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ప్రత్తిపాటి చెప్పారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగితేనే అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. మహిళల భాగస్వామ్యం లేని రంగంలేదని, అన్నిరంగాల్లో వారి పనితనం పెరగడం నిజంగా దేశానికే గర్వకారణమన్నారు.ఆస్తిహక్కు ప్రత్యేక మహిళా విశ్వవిద్యాలయంతో ఎన్టీఆర్ మహిళాపక్షపాతిగా పేరొందారు.

**తెలుగు మహిళల శక్తియుక్తుల్ని ప్రపంచానికి పరియం చేసిన నాయకుడు చంద్రబాబు**

స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగింటి ఆడబిడ్డలను ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా ముందుకొచ్చేలా ప్రోత్సహించారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం ఆయనలోని మహిళాపక్షపాతానికి నిదర్శనమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. తెలుగు మహిళలు, యువతుల శక్తియుక్తులను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తెలుగు మహిళలు కసితో పనిచేయబట్టే 2024 ఎన్నికల్లో కూటమికి తిరుగులేని విజయం దక్కిందన్నారు. అమరావతి ఉద్యమంలో మహిళలు పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు.డ్వాక్రా మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన ఏకైక నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. తెలుగుదేశం, ఎన్టీఆర్, చంద్రబాబులు తెలుగు మహిళల సంక్షేమానికి చేసిన కృషి, మరెపార్టీ ఏ నాయకుడు చేయలేదన్నారు.

**ఒయాసిస్ సేవలు వెలకట్టలేనివి మహిళల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్**

ఒయాసిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకురాలు కందిమళ్ల జయమ్మ మహిళల అభ్యున్నతికి చేస్తున్న కృషి, సంస్థ తరుపున అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ప్రత్తిపాటి కొనియాడారు. పదకొండు మంది సభ్యులతో ప్రారంభమైన ఒయాసిస్ సంస్థ నేడు 180 మంది సభ్యులతో సేవాకార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళా కార్యక్రమాలకు అనువుగా ఉండేలా ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ, విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చైర్మన్ లావు రుద్రమదేవి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమల్ల జయమ్మ, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, ఒయాసిస్ వెల్ఫేర్ కార్యదర్శి విజయ లక్ష్మి, కూటమి నాయకులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం.

## - జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్).







చిలకలూరిపేట మార్చి – 08 (లక్ష్యం న్యూస్)
పట్టణంలోని బీసీ మహిళల హాస్టల్ లో ఆదివారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ముక్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని హాజరయ్యారు. ప్రముఖ శ్రీవాద రచయిత్రి గంగవరం సునీత ముక్య వక్తగా హాజరై మాట్లాడారు. స్త్రీకి సమానత్వం ఉందని చెబుతున్నారు గానీ అది ఎక్కడ కనిపించదతమిలేదన్నారు. తమ మనుగడ కోసం మహిళలు వుద్యమించాలన్నారు. ఇప్పుడు వస్తున్న స్త్రీవాద సాహిత్యాన్ని చదవాలని తెలిపారు. చైర్మన్ రఫాని మాట్లాడుతూ మహిళలు ఆత్మన్యూనత విడనాడాలన్నారు. ఈ కార్యక్రమానికి గార్డ్స్ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా రిటైర్డ్ ఉపాధ్యాయురాలు భూలక్ష్మి, సాయిప్రసంతి వృద్ధాశ్రమం నిర్వాహకురాలు షేక్ అమీనా, బి.సి. మహిళా హాస్టల్ వార్డన్ దుర్గాదేవి, బిసి బాయ్స్ హాస్టల్ వార్డన్ గుర్రం కృపావతి నీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు బి అజయ్ బాబు, డా. చుక్క విన్సెంట్ పాల్, ఉపాధ్యయులు కుమార్, దార్ల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం.

## - నాదెండ్ల సొసైటీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు.




**నాదెండ్ల, మార్చి– 08 (లక్ష్యం న్యూస్)**
మండల కేంద్రం నాదెండ్లలో రైతులకు మరో సౌకర్యం ఆదివారం అందుబాటులో వచ్చింది. స్థానిక పాత సొసైటీ భవనంలో మార్కుఫెడ్ – నాబార్డు శాఖల ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని నాదెండ్ల సొసైటీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు ఆదివారం ఉదయం ప్రారంభించారు. నాదెండ్ల, గణపవరం, సాతులూరు, ఇర్లపాడు గ్రామాలలో శనగ పండించే రైతులకు ఈ కేంద్రం ఉపయుక్తంగా ఉంటుందని హరిబాబు పేర్కొన్నారు. సదరు నాలుగు గ్రామాలకు చెందిన రైతులు తమ శనగ పంటను ఈ కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవచ్చని ఆయన వివరించారు. ప్రస్తుతం శనగ పంటకు ప్రభుత్వం రూ. 5875/- లను మద్దతు ధరగా అందిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రంలో తమ పంటను విక్రయించదలచిన రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, తేమ శాతం 14 శాతం ఉండేలా జాగ్రతలు వహించాలని తెలిపారు. శనగలలో ఇతర పంట గింజలు, వ్యర్థ పదార్థాలు లేకుండా చూడాలన్నారు. పురుగు పట్టి తాలుగా మారిన గింజలను వేరు చేయాలని కోరారు. పంట సస్యరక్షణ, నిల్వ చేయుటలో అధికారుల సూచనలను రైతులు పాటించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని, వారి ద్వారా రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు తైవాన్ స్ప్రేయర్లను హరిబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత, ఏఈవో శ్రీనివాసరావు, నాదెండ్ల గ్రామ సర్పంచి మొగిలి నాగలక్ష్మి, సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు లక్ష్మి రెడ్డి, ఆంజనేయులు, రైతు విభాగం అధ్యక్షులు యనమదల సూర్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు ఆరె రామారావు, సీనియర్ నాయకులు వేములపల్లి వెంకటేశ్వర్లు, నెల్లూరి పూర్ణయ్య, చాగంటి అమరయ్య, మొగిలి సాంబయ్య, చేకూరి నారాయణ స్వామి, నల్లమోతు వెంకట నారాయణ, వేములపల్లి శరత్, కక్కెర అనిల్, గ్రామ వ్యవసాయ సహాయకులు శివారెడ్డి, నాయక్, రైతులు పాల్గొన్నారు.

# అమరావతిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...







గుంటూరు మార్చి. 8 లక్ష్యం న్యూస్ ప్రతినిధి (ఏ .లలిత):
మార్చి 8 ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .... ఆడవాళ్లు ఎప్పటికీ వంటింటి కుందేలు కాదని... ఆడవాళ్లు ప్రతి ఒక్క రంగంలో ముందున్నారని అలాగే తెలుగుదేశం పార్టీ ఉన్నంతవరకు ఆడవాళ్ళను ప్రతి ఒక్క రంగంలో ముందంజలో ఉంచుతామని ప్రసంగించారు....

# ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి గిరి ప్రదర్శనలో పాల్గొన్న భక్తులు





కదిరి, మార్చి,8, (లక్ష్యం న్యూస్)

శ్రీ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం "స్వాతి నక్షత్రం సందర్భంగా స్తోత్రాద్రి గిరిప్రదక్షిణలో పాల్గొన్న శ్రీ వారి భక్తులు. ఆదివారం,భక్తులను రక్షించడం కోసం ఆ శ్రీమన్నారాయణుడు ప్రతి యుగంలో అవతారం దాల్చి దుష్టుల శిక్షించి శిష్టులను రక్షించుకుంటున్నాడు.శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారు కొండల లక్ష్మీ నారసింహుడుగా , కాటమ రాయుడుగా వెలసిన స్తోత్రాద్రిపై ( కదిరి కొండ ) మొదట పాదం మోపారని అందుకే ఈ క్షేత్రానికి ఖాద్రీ పురం అనే పేరు వచ్చిందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ఇంతటి మహత్యం కలిగిన కదిరికొండకి శ్రీ వారి భక్తులు శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం రోజున శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి తూర్పు రాజగోపురం వద్ద నుంచి పాదయాత్రగా బయలుదేరి కుమ్మరవాండ్ల పల్లి గ్రామంలో కొండల లక్ష్మీ నారసింహుడుగా వెలసిన కదిరి కొండ వద్దకు చేరుకొని అర్చకులు ప్రత్యేక హారతులు ఇచ్చిన అనంతరం గోవింద నామస్మరణతో హరి కీర్తనలతో జయ జయ సింహా జై శ్రీ ఖాద్రీ లక్ష్మీ నరసింహ అంటూ మహిళలు,వృద్ధులు,పిల్లలు,యువకులు పెద్దయెత్తున స్తోత్రాద్రి గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు "శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి కదిరి బృందం" వారు మహాప్రసాద వితరణ సదుపాయం కల్పించారు. ఆలయ అధికారులు శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు భక్తులకు మంచినీరు , మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.శ్రీ వారి భక్తుల సౌకర్యార్థం కదిరి కొండ చుట్టూ ఆలయ అధికారులు , ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి గిరి ప్రదక్షిణకు అనుకూలంగా రహదారి నిర్మించాలని శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు మరియు శ్రీ వారి భక్తులు కోరుకుంటున్నారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్ కుటుంబ సమేతంగా స్వామి వారికి పూజలు





**కదిరి, మార్చి, 8,(లక్ష్యం న్యూస్)**

కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం బద్రీనాథ్ స్వామి మహోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ కుటుంబ సమేతంగా స్వగృహం నందు లక్ష్మి నరసింహ స్వామికి పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందడం జరిగింది. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

### ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న

# వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బి ఎస్ ,మక్బుల్





**కదిరి, మార్చి 8, (లక్ష్యం న్యూస్)**

కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన మోహిని ఉత్సవంలో కదిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బిఎస్ మక్బుల్ పాల్గొన్నారు.

మొదట ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి మూలవిరాట్ ను ఆయన దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం యాగశాలలో ప్రత్యేక పూజలు పాల్గొని వేద పండితుల ఆశీర్వాదాలు అందుకున్నారు. అక్కడి నుండి అలంకరణ మంటపంలో మోహిని అవతారంలో ఉన్న ఉత్సవమూర్తులను దర్శించుకున్నారు . అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మక్బుల్ గారికి ఆలయ అర్చకులు ఆశీస్సులు అందజేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు అందించాలని ఈ సందర్భంగా స్వామివారిని సమన్వయకర్త బిఎస్ మక్బుల్ వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్ ఇ సి మెంబర్ డాక్టర్ బత్తల హరి ప్రసాద్ మాజి ఆలయ కమిటీ చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణా , నల్లచెరువు కన్వీనర్ మొండెం రవికుమార్, పాలపాటి దీన్ని మాజి ఆలయ చైర్మన్ ఆనంద్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు బాబ్జాన్ ,రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి వల్లమ్ రాజేంద్ర , జిల్లా అధికార ప్రతినిధి లింగాల మధుసూదన్ రెడ్డి గారు, సీనియర్ నాయకులు కొక్కంటి శ్రీనివాస నాయుడు ,జిల్లా ఎస్సి ఉపాధ్యక్షులు భాస్కర్ , చెన్నూర్ గంగాధర్ , నియోజకవర్గం ఎస్సి అధ్యక్షులు మేకల నర్సింహులు ,పట్టణ ఎస్సి అధ్యక్షులు చిన్న రెడ్డెప్ప , ఎస్టీ సెల్ బాబు నాయక్,యూత్ అధ్యక్షులు నియోజకవర్గం రమేష్ యాదవ్, పట్టణ యూత్ . బాబా ,వాణిజ్య విభాగం అధ్యక్షులు షకీల్ బాలు ,వైస్సార్సీపీ నాయకులు సమీర్,శ్రీధర్ ,తదితరులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి









**పుంగనూరు నియోజకవర్గం మార్చి 8 (లక్ష్యం న్యూస్)**

అన్నమయ్య జిల్లా,పుంగనూరు పట్టణ పరిధిలో గల అగ్రికల్చర్ మార్కెట్ నందు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి పుంగనూరు మండలం అగ్రికల్చర్ మార్కెట్ నందు సిసి రోడ్లు, మరియు షాపింగ్ రూములకు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి(చల్లా బాబూరెడ్డి).ఈ సందర్బంగా స్థానిక వ్యాపారస్తులతో మీటింగ్ నిర్వహించి మార్కెట్లో గల సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలకు త్వరలోనే ముఖ్యమంత్రి మరియు సంబంధిత మంత్రులతో ఆదేశాలు జారీ చేయించి పరిష్కారం చూపుతామని చల్లా బాబురెడ్డి హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి వర్యులు మాట్లాడుతూ..రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం దేయం సభాముఖంగా తెలియజేశాడు.పుంగనూరులో చింతపండు వ్యాపారస్తుల సమస్యల గురించి చల్లా బాబు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అచ్చం నాయుడు తో చర్చించి వ్యాపారస్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం హామీ ఇచ్చాడు.కూటమి ప్రభుత్వంలో అక్రమాలకు తావు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అని సభాముఖంగా తెలియజేశాడు.గత ప్రభుత్వంలో పుంగనూరులో నియోజకవర్గంలో దౌర్జన్యాలు,రౌడీయిజాలు ఎదుర్కొని రాష్ట్ర రాజకీయాలను మార్చిన నియోజకవర్గం పుంగనూరు నియోజకవర్గం అని చల్లా బాబు రెడ్డి గారి నాయకత్వంలో నియోజకవర్గంలోని అతి తొందరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు గెలుపొందే విధంగా కృషిచేసి ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇంచార్జి వెంకటరమణ రాజు మరియు మార్కెట్ యార్డ్ చేర్మెన్ సెమీపతి &డైరెక్టర్లు, సీనియర్ నాయకులు పతిరాజు,ముస్లిం మైనారిటీ నాయకులు తెలుగుదేశం పార్టీ మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## ఆటో ని డీ కొన్న బేలోరో వాహనం

పుంగనూరు మార్చి 8 (లక్ష్యం న్యూస్)అన్నమయ్య జిల్లా,పుంగనూరు,మదనపల్లి బైపాస్ శ్రీకృష్ణ దేవరాయలు సర్కిల్ వద్ద ఆటోని బొలెరో వాహనం ఢీకొనడం జరిగింది. ఆటోలో ముగ్గురు ప్రయాణికులు ప్రయాణిస్తుండగా ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా మరొక్కరికి స్వల్ప గాయం అయింది. స్థానికుల కథనం మేరకు బంగారుపాలెం నుండి మదనపల్లి కు కనుమలో గంగమ్మ జాతరకు వెళ్తున్న ఆటో అని సమాచారం అందింది. అదేవిధంగా మదనపల్లె నుండి కోలార్కు టమాటా లోడూతో బొలోర వాహనం వెళ్తుండగా మార్గమధ్యంలో ప్రమాదం చోటుచేసుకుంది పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియజేసి ఉంది.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.



**చిలకలూరిపేట మార్చి-08 (లక్ష్యం న్యూస్)**

అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం కార్యక్రమాన్ని స్థానిక గిరిజన (ఎస్టి) కళాశాల బాలికల కళాశాల్లో ప్రజాసంఘాలు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గిరిజన బాలికల కళాశాల హెచ్ డబ్ల్యు ఓ సిహెచ్ నాగరాజకుమారి అధ్యక్షత వహించగా మహిళా ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా దేశంలో మహిళల అసమానతలు అత్యాచారాలు లేని మంచి సమాజం రావాలని మహిళల హక్కుల కోసం ఉద్యమం చేయడమే శ్రామిక మహిళా దినోత్సవం స్ఫూర్తి ని కొనసాగించడమని అన్నారు .ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓసిహెచ్ నాగరాజకుమారి, ఉపాధ్యాయురాలుకె. జయశ్రీ జడ్పీహెచ్ఎస్ ఈపూరు, రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు సోషల్ వర్కర్, కృష్ణకుమారి,ఎం శోభ ఏఎన్ఎం లను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా పలువురు మహిళా కార్మికులను సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా కళామండలి రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఉన్నం రాణి. గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోటా నాయక్, పిడిఎం సీనియర్ నాయకులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జి.రామకృష్ణ, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్, పిడిఎం జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బి.రాంబాబు నాయక్, విద్యార్థినులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలి.- సిపిఎం.




**మచిలీపట్నం మార్చి 8 లక్ష్యం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం మచిలీపట్నం రాజుపేట లో ప్రజలతో కలిసి సిపిఎం శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.మహిళలు ఉత్సాహంగా పాల్గొని గ్యాస్ బండ రేట్లు తగ్గించాలని నినాదాలు చేశారు.సిపిఎం నాయకులు బూర. సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సిఐటియు కన్వీనర్ చిరువోలు జయరావు,టీ. చంద్రపాల్ ,పి. రాజు,కొడాలి సుజాత,చిరువోలు విజయలక్ష్మి , బూర భవాని,పి.స్రవంతి,పి.లావణ్య,పి.యేస్తేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు ఇఫ్తియార్ ను విజయవంతం చేయండి

### కదిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బిఎస్ మక్బుల్



**కదిరి, మార్చి,8, (లక్ష్యం న్యూస్)**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 10న గుంటూరు శ్రీ కన్వెన్షన్ హాల్ లో జరిగే ఇఫ్తియార్ దావత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొంటారని శ్రీ సత్య సాయి జిల్లా కదిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బిఎస్ మక్బుల్ మీడియా సమావేశంలో వెల్లడించారు. 10వ తేదీ సాయంత్రం శ్రీ కన్వెన్షన్ హాల్ లో జరిగే దావత్ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు పార్టీ పెద్దలు, నేతలు పాల్గొంటారని బిఎస్ మక్బుల్ మీడియాకు తెలిపారు. దావత్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. దావత్ కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లు చేస్తున్నామని భారీ ఎత్తున హాజరయ్యే కార్యక్రమంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## డాక్టర్ బత్తల హరిప్రసాద్ ని

### ఎంపీటీసీ. కో ఆప్షన్ సభ్యులు అల్లబకాష్ సన్మానించారు.





**కదిరి, మార్చి, 8, (లక్ష్యం న్యూస్)**

కదిరి నియోజకవర్గం కుమ్మరవండ్లపల్లి పంచాయతీ సున్నపగుట్ట తండా నివసితులు ఎంపీటీసీ.కో ఆప్షన్ సభ్యులు అల్లబకాష్ రాయదుర్గం నియోజకవర్గ పరిశీలకులుగా నియమకులైన డాక్టర్ బత్తల హరిప్రసాద్,వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ . ,ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గాయజ్ మహబూబ్ వక్కల నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO